అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు మేము సిద్ధం : కాంగ్రెస్

నవతెలంగాణ-ఖానాపురం

కోట్లు నిధులు తీసుకొచ్చి మండలాన్ని అభివద్ధి చేసాం అని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ అభివద్ధి చేశారో చూపించాలని బహిరంగచర్చకు మేము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ల జగన్‌మోహన్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం అగ్రిమెంట్ లేకుండానే, నిధులు మంజూరు కాకుండానే కాంట్రాక్టర్లుతో కుమ్మక్కై పనులు మొదలుపెట్టి, ప్రభుత్వం మారగానే ఎక్కడ పనులు అక్కడ ఆగిపోయేసరికి కాంగ్రెస్ ప్రభుత్వం అభివద్ధి పనులకు అడ్డుగా మారిందంటూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై నిందలు మోపడం సరైంది కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే లేని జీవోలను సష్టించి, అభివద్ధిని ప్రజల ముందు చూయించి మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. గత ప్రభుత్వం కులానికి ఒక కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని ఇచ్చిన ప్రొసీడింగ్ కాపీలు చెత్తకుప్పలోకి చేరాయని అన్నారు.



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ ఎమ్మెల్యే చొరవతో నిర్మిస్తున్నామని అన్నారు. పాకలచెరువు పుట్టిన నాటి నుండి ఎమ్మెల్యేకి దానిపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఎంపీపీ, ఎంపీటీసీగా గెలిచిన కొత్తూరు, రాగంపేట, రంగాపురం గ్రామాల్లో కోటి రూపాయలతో అభివద్ధి చేశామని చెప్పుకుంటున్నారు కానీ ఆ గ్రామాల్లో ఎక్కడ చూసినా అభివద్ధి అనేది కానరావడం లేదని, అభివృద్ధి మాటల్లోనే కానీ ఆచరణలో లేదన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బిక్కు మురళి, విజకర్‌రావు, షేక్ ముస్తఫా, వల్ల శ్రీనివాస్, మోహన్ నాయక్, షేక్ లాల్ సాబ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు వరంగల్‌లో మూడు నామినేషన్లు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ లోక్‌సభ స్థానానికి తొలిరోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం తొలిరోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ (రిజిస్టర్డ్ పార్టీ) అభ్యర్థిగా అంబోజు బుద్దయ్య, ఇండిపెండెంట్‌గా బరిగెల శివ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా (రిజిస్టర్డ్ అన్ రికాగ్నైజ్డ్) అభ్యర్థిగా తౌటపల్లి నర్మద ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లను దాఖలు చేశారు.

అశోక్ కుటుంబానికి స్నేహహస్తం చేయూత

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రభుత్వ ఉద్యోగం రాలేదని ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన సారెకొక్కు అశోక్ కుటుంబానికి స్నేహ హస్తం గ్రూప్ సభ్యులు చేయూతనందించారు. గురువారం స్నేహహస్తం గ్రూప్ ప్రతినిధి ఎండి.రఫి ఆధ్వ ర్యం లో మాజీ టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్ చేతుల మీదుగా అశోక్ సతీమణిలతకు రూ.13వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అడప మహేష్ మాట్లాడుతూ స్నేహహస్తం వాట్సాప్ గ్రూప్ సభ్యులు అశోక్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని స హాయం అందించడం గొప్ప విషయం అన్నారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం గ్రూప్ సభ్యులు జంగాలపల్లి రాజు, గణిపాక శివ, పిట్టల సంజీవ్, కొత్తపెల్లి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ వే బ్రిడ్జిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

జగదీశ్వర పబ్లిక్ వే బ్రిడ్జిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై గూడ అరుణ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వేభూతి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పబ్లిక్ వే బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ 80 టన్నుల సామర్థ్యం కలిగిన వే బ్రిడ్జి కాంటను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేభూతి రాజకుమార్, శివకుమార్, మాజీ సర్పంచ్ లు కుండే మల్లయ్య, తప్పట రమేష్, హమాలి సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

టీఎంహెచ్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేందర్

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర నరేందర్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టె పద్మయ్య ఆధ్వర్యంలో టీఎంహెచ్ డీ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజ్ మాదిగ నియామక పత్రం అందజేశారు. అనంతరం బొమ్మెర నరేందర్ మాట్లాడుతూ మాదిగ జాతి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. జాతి ఐక్యత, అభివద్ధికి, భవిష్యత్ తరాల నిర్మాణానికి సేవ చేస్తానని తెలిపారు. మహనీయులు అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చడానికి తన వంతు కృషి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొట్టె శ్రవణ్ కుమార్, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శులు దుపాకి నరేందర్, కాయిత ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఇల్లందుల సమ్మయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గన్నారపు సంగీత్, జనరల్ సెక్రటరీ దేవరకొండ శ్రవణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం స్థానికులు కోదాటి పుష్పలత-సంపత్ రావు కుమారుడు రంజిత్-లక్ష్మీ శరణ్య దంపతులు తమ వంతుగా రూ.50,116లు ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాజు యాదవ్ స్థానికులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి గుడికి మైక్‌సెట్ వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబీతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి చేతన్‌నాయక్ జ్ఞాపకార్థంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ గురువారం ఆలయ కమిటీ నిర్వాహకులకు మైక్ సెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోతు రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కొంకపాక క్రాస్ రోడ్ వద్ద సాయి దాబా లో గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారననే సమాచారం మేరకు పర్వతగిరి పోలీసులు తనిఖీలు చేపట్టగా నిర్వాహకుడు మూడెత్తుల తండాకు చెందిన మూడు రమేష్ విక్రయిస్తున్న క్రమంలో రూ.లు 3,300 విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు రమేష్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.వెంకన్న నాయక్ మీడియాకు తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు ఏ ఎస్సై రవీందర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

20న విజ్ఞాన భారతిలో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 20న మండలంలోని చింత నెక్కొండ విజ్ఞాన భారతి విద్యాలయం 36వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే పాటలు, నత్యాలు, మిమిక్రీ, మ్యాజిక్ మొదలగు సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదివి ప్రస్తుతం వివిధ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. గ్రామస్తులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మానుకోట ఎవరికి బాట... గెలుపుపై కాంగ్రెస్‌లో ధీమా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ధీమాతో వుంది. గత పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి పోరిక బలరాంనాయక్‌పై 1 లక్షా 46 వేల 633 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. నాడు ఎన్నికలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌తోపాటు సిపిఐ, టిజెఎస్ అభ్యర్థులు సైతం పోటీ చేశారు. నేడు మే 13న జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు పోటీ చేయనున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భద్రాచలం (ఎస్టీ) మినహా మిగతా 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. తాజాగా భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లనుపరిశీలిస్తే ఈ పార్లమెంటు నియో జకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ కంటే 2 లక్షల 98 వేల 198 ఓట్ల మెజార్టీ వుండడం గమనార్హం. ఈసారి ఇక్కడ జరుగుతున్న ఎన్నికలు కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే జరుగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల విజయంతో కాంగ్రెస్‌లో జోష్ పెరిగింది. బిఆర్ఎస్‌లో స్తబ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో మహబూబాబాద్‌లో భారీ మెజార్టీతో విజయం సాధించడానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న 'జనజాతర' సభలో ప్రసంగించనున్నారు. ఈ సభ విజయవంతానికి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దిశానిర్దేశంలో ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు.

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఈసారి జరిగే ఎన్నికలు కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య ముఖాముఖి పోటీ జరుగనుంది. గత పార్లమెంటు ఎన్నికల్లో ఈ నియోజకవర్గం పరిధిలో బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి, ప్రస్తుత అభ్యర్థి మాలోత్ కవిత తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి పోరిక బలరాంనాయక్‌పై 1 లక్షా 46 వేల 633 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించిన విషయం విదితమే. ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ (ఎస్టీ), డోర్నకల్ (ఎస్టీ), ములుగు (ఎస్టీ), నర్సంపేట, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు (ఎస్టీ), పినపాక (ఎస్టీ), భద్రాచలం (ఎస్టీ) నియోజకవర్గాలున్నాయి. ఈ 7 నియోజకవర్గాల్లో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో 6 అసెంబ్లీ నియోజకవర్గాలు ములుగు, మహబూబాబాద్, డోర్నకల్, నర్సంపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. కేవలం భద్రాచలంలో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయం సాధించినా, తాజాగా ఆయన కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు ఎదురీత తప్పడం లేదు.

తాజా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీకి 6 లక్షల 85 వేల 897 ఓట్లు, బిజెపికి 34 వేల 431, బిఆర్ఎస్‌కు 3 లక్షల 87 వేల 699 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీలో వచ్చిన ఓట్లను పరిశీలిస్తే బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీకి 2 లక్షల 98 వేల 198 ఓట్ల ఓట్లు అధికంగా వున్నాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కవిత 1 లక్షా 46 వేల 633 ఓట్ల మెజార్టీతో గెలిచిన విషయం విదితమే.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ముఖాముఖి

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్యే ముఖాముఖి పోటీ నెలకొంది. గత పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ నియోజకవర్గం పరిధిలో ఎక్కువగా వుండడంతో బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో రాజకీయ ముఖచిత్రం తలకిందులయ్యింది. దీంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. భద్రాచలం నియోజకవర్గంలో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రావు గెలవగా, ఆయన సైతం తాజాగా కాంగ్రెస్‌లో చేరడంతో ఈ పార్లమెంటు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ పక్కా స్కెచ్‌తో ప్రచారం నిర్వహిస్తుంది.

ముగ్గురూ గతంలో ఎంపీలే..

ఈ తాజా పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల్లో బరిలోకి దిగిన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు గతంలో ఇక్కడి నుండి ఎంపీలుగా గెలిచిన వారే కావడం గమనార్హం. 2009లో ఇక్కడి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన పోరిక బలరాంనాయక్ ఎంపిగా విజయం సాధించి కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు.

2014లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజ్మీరా సీతారాంనాయక్ ఎంపిగా గెలుపొందారు. ప్రస్తుతం ఆయన బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరారు. ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా మాలోత్ కవిత ఎంపిగా విజయం సాధించారు. ఇప్పుడు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

ఎన్నికల్లో అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పక్కాగా లెక్కించాలి

- **ఎన్నికల వ్యయ పరిశీలకులు ధిలీబన్, ధీరజ్ సింగ్**



నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని వ్యయ పరిశీలకులు ఎ.ధిలీబన్, ధీరజ్‌సింగ్‌లు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్‌అధికారి, జిల్లాకలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్‌లతో కలిసి కేంద్రఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ.ధిలీబన్, ధీరజ్ సింగ్‌లు జిల్లా ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు, నియోజకవర్గాల సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీంల సభ్యులతో వారు సమీక్షించారు. ఎన్నికల్లో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన కమిటీలు, బృందాలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం తదితర వివరాలను ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టి బృందాలు వ్యయపరిశీలకులకు వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వే యలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్, ఎంసీఎంసి బృందాలు జిల్లాలో సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వర్తించే లా నోడల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, వారంగల్ పశ్చిమ, పరకాల, భూపాలపల్లి, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి అసంబ్లీ సెగ్మెంట్లలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ప్రతి ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, విఎస్‌టీ, వీవీటీలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అకౌంటింగ్ టీం సభ్యులు ఆయా వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను రిటర్నింగ్ అధి కారికి సమర్పించా లన్నారు.

ర్యాలీ లు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చేయాలన్నారు. పోటీ చేయు అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల వ్యయ అకౌంట్‌లు, రిజిష్టర్‌లు సక్రమంగా నిర్వహించాలన్నారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తర్వాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మధ్య మూడురోజుల వ్యవధి ఉండాలని వారు స్పష్టం చేశారు. అనుమతి తీసుకున్న వాహనాలు కంటే ఎక్కువ ఉపయోగిం చిన ఖర్చులు నమోదు చేసి అనుమతి రద్దు చేయాలన్నారు. ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించ రాదని, ఆ అభ్యర్థి వ్యయంలో ఖర్చు నమోదు చేసి అనుమ తులు రద్దు చేయాలన్నారు. కరపత్రాలు, పోస్టర్‌లు, ఫ్లెక్స్‌లు ముద్రించేటపుడు ప్రింటర్, ప్రచురణకర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల్లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు ఎన్నికల సంఘం విడుదల చేసిన ధరల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే డబ్బు, మద్యం పంపిణీపై ఫ్లయింగ్ స్క్వాడ్ లు, ఎస్.ఎస్.టి లు తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, సంజీవ రెడ్డి, పుష్ప లత, ఆయుబ్ అలీ, జిల్లా ఎక్సైజ్ అధికారి చంద్ర శేఖర్ , 7 అసంబ్లీ సెగ్మెంట్ల సహాయ వ్యయఅధికారులు, అకౌంట్ అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

స్థానిక సమస్యలు పరిష్కారం అయ్యేదెప్పుడో..!

- **ఆగుతూ సాగుతున్న అభివృద్ధి పనులు**
- **ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు త్వరగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు. రోడ్ల విస్తరణలో భాగంగా పార్కింగ్ ప్రదేశాలు ఇప్పటి వరకు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి. అంతేకాకుండా వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోయి, చెరువుల్లో, కుంటల్లో నీరుసైతం అడుగంటి పోయింది. నియోజకవర్గానికి తాగునీటి సరఫరాకు ధర్మసాగర్ చెరువు ప్రధాన వనరు కావడం వల్ల అక్కడినుండి తూర్పునియోజకవర్గ ప్రజలకు తాగునీటిని అందించే క్ర మంలో పైపులైన్, వాల్వ్‌లు మరమతులకు గురవడం తదితర సమస్యలతో నియోజకవర్గంలో నీటి సరఫరాకు తరచుగా అంతరాయం కలుగుతుండడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కాశీబుగ్గ, గిర్మాజీపేట, ఎల్‌బినగర్, ఎంజీఎం రోడ్డు వంటి పలు ప్రాంతాలలో లీకేజీల వల్ల నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని సంబంధిత అధి కారులు ప్రత్యేక దృష్టిసారించవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు. మిషన్ భగీరథ పైపులు వేయడానికి రోడ్డును తవ్వి పూడ్చక పోవడంతో వాహన చోదకులు ప్రమాదానికి గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. నియోజకవర్గంలో స్మార్ట్ సిటీలో భాగంగా సెంట్రల్ లైటింగ్ విధానాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఓ సిటి, కాశీబుగ్గ, ఖిలా వరంగల్ పలు ప్రాంతా ల్లో విద్యుత్ దీపాలు వెలగకపోవడం వల్ల చిమ్మ చీకటి ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న దుస్థితి నెలకొంది.

తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను భూ కబ్జాదారులు అక్రమంగా కబ్జాలు చేస్తున్నారని ప్రజల నుండి ప్రశ్నలు వ్యక్తమవుతున్నా వీటిపై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికా కుండా భవిష్యత్‌తరాలకు ప్రభు త్వ స్థలాలు ఉప యుక్తమయ్యేటట్లు చూడాలని పలువురు కోరుతున్నారు. వేసవికాలం దృష్ట్యా పలు ప్రాంతాల్లో విద్యుత్ నిరంతరం ఉండేటట్లు ప్రజలకు నిరంతరం విద్యుత్తును అందించే విధంగా ప్రయత్నాలు చేయాల్సి ఉంది. గతం ప్రభుత్వం వేసిన రోడ్లలలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వల్ల ఎంజీఎం, పోచమ్మ మైదా న్, కాశీబుగ్గ, శివనగర్ వంటి పలు ప్రాంతాలలో రోడ్లు అతు కులమయమై, గుంతలు ఏర్పాడి రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారు లేకపో లేదు. ఏదేమైనప్పటికీ ప్రస్తుత ఎన్నికైన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రతి సమస్యపై అధికారులతో సమీక్షించి ప్రజలలో ఇబ్బందులు లేకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని అప్పుడే ప్రజాపాలన సురక్షితమవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి : పేరుమల్ల లక్ష్మణ్, ఎల్‌బీ నగర్



నియోజకవర్గంలో గత ప్రభుత్వం శంకుస్థాపన చేసిన పనులను వెంటనే సంబంధిత అధికారులను సమన్వయంతో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి. వేసవి కాలం నేపథ్యంలో తాగునీటి సమస్య తరచుగా వెంటాడుతుంది. విద్యుత్‌దీపాలు పలు ప్రాంతాల్లో వెలగడం లేదు. సమస్యలు త్వరగతిన పరిష్కరించాలి.

లీకేజీలను అరికట్టాలి : కేడల ప్రసాద్, రంగశాయిపేట



కాశిబుగ్గలో లీకేజీలు ఎక్కువగా ఉండటంతో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. లీకేజీల వల్ల నీటి సరఫరా లో ప్రెజర్ తక్కువ రావడంతో తాగునీరు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే లీకేజీల అరికట్టి తాగునీటిని సక్ర మంగా అందించాలి.

ప్రతీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదే

- **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

నవతెలంగాణ-పర్వతగిరి



బీఆర్ఎస్ లో పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తను కాపాడుకునే పూర్తి బాధ్యత నాదేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి విజయం సాధించేవిధంగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. మండల ఇంచార్జిలు ప్రతిగ్రామంలో గ్రామశాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి వరంగల్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోసం కృషిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీకార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్తని కాపాడుకునే బాధ్యత నాదేనని చెప్పారు. పార్టీ వదిలి వెళ్లిన వాళ్లే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలను తీసుకెళ్లాలని తెలిపారు. పార్టీకి మండల, గ్రామ కమిటీలే సుప్రీంగా ఉండాలని ఇతర పార్టీలు బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. కార్యకర్తలు అందరూ కలిసి పనిచేసి ప్రజల్లో మార్పు తీసుకురావాలని కోరారు.

ఈ సమావేశంలో మండల ఎన్నికల ఇంచార్జి, వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, పార్టీ మండల కన్వీనర్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, ఎంపీపీ లునావత్ కమల, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మోటాబోతుల మనోజ్ కుమార్, నాయకులు బోయినపల్లి యుగంధర్‌రావు, చిన్నపాక శ్రీనివాస్, ఎంపీటీసీలు మాడుగుల రాజు, కరిమిళ్ల మోహన్ రావు, సూర రమేష్, మట్టపెల్లి మాధవరావు, ఎర్పుల శ్రీనివాస్, తౌటి దేవేందర్, సూర అశోక్, పంజా మహేష్, గంధం భాస్కర్, దర్నోజు దేవేందర్, కరిమిళ్ల దుర్గారావు, గొనె సంపత్, ఆమడగాని రాజుయాదవ్, కొల్లూరి వెంకటేశ్వర్లు, బూర శ్యాం, చింతల శ్రీనివాస్, జూల్లపెల్లి దేవేందర్ రావు, బోట్ల భాస్కర్, అనుబంధ సంఘాల నాయకులు, యువజన సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

- **జిల్లా పంచాయతీ అధికారి కల్పన**

నవతెలంగాణ-నల్లబెల్లి



గ్రామ పంచాయతీల్లో నిర్వహించే రికార్డులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన అన్నారు. మండలంలోని నందిగామ గ్రామంలో మండల పంచాయతీ అధికారి కోచన ప్రకాష్, జిల్లా అధికారి కల్పన గ్రామపంచా యతీలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోనీ డంపింగ్ యార్డ్, నర్సరీ, మంచినీటి సరఫరా ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించి గ్రామపంచాయతీ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ అధికారి రాజు, మల్టీ పర్పస్ సిబ్బంది కిషన్, రాజు, కౌసల్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండి భక్తి భావాన్ని పెంపొందించు కోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని ఏ బి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండా లో గురువారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పర్వత గిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, నాయకులు చిన్నపాక శ్రీనివాస్, శ్యామల వెంకట్రామిరెడ్డి, గటిక మహేష్, కరిమిల్ల దుర్గారావు, గంధం బాలరాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు భూక్యా వీరన్న నాయక్, రాములు, మోహన్, అర్చకులు గురుబ్రహ్మాచార్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

ఏబీవీపీ మతోన్మాద గుండాలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
- దాడిని ఖండిస్తూ కేయూ మొదటిగేట్ వద్ద నిరసన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నిత్యం దాడులకు పాల్పడుతున్న ఏబీవీపీ మతోన్మాద గుండాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో బుధవారం అర్ధరాత్రి ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ మతోన్మాద గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ గురువారం కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మొదటి గేటు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ కూటమి విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయం సాధించడంతో తట్టుకోలేని ఏబీవీపీ మతోన్మాద గుండాలు ప్రతిరోజు ఏదో ఒక దాడికి ఎస్ఎఫ్ఐ నాయకుల పైన పాల్పడుతున్నారన్నారు. ఎదురుగా నిలబడేదమ్ములేక దాడులు చేస్తూ యూనివర్సిటీలో ఒక గుండ రాజకీయాలను చేస్తున్నార న్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పురుషోత్తం సాయికిరణ్, ఉపాధ్యక్షులు జస్వంత్, పరిమళ లు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు, విద్యార్థి నాయకుల పైన దాడి చేయడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దమ్ములేని మతోన్మాద సంఘం విద్యార్థులపై దాడిచేయడం హేయమైన చర్య అన్నారు. మీకు దమ్ముంటే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. మీ బలం ఏమిటో మొన్న జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో తెలిసిందన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపైన రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ అధికారులు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో ఉద్యమాలు ఉధతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిల్, సందీప్, రాజ్‌కుమార్, సాయి, ఉదయ్‌లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్రామిరెడ్డి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

దళారుల దోపిడీ లేకుండా రైతాంగాన్ని సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు వరి ధాన్యాన్ని తాలు లేకుండా తీసుకురావా లన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఐకేపీ ఏపీఎం రవీందర్, తహశీల్దార్ జగత్ సింగ్ లకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ సదానందం తదితరులు ఉన్నారు.

రీజోనెన్స్ కళాశాలపై చర్యలు ఏవి ?

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న, ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న హనుమకొండ లోని రిజోనెన్స్ కాలేజీ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి ప్రశ్నించారు. హనుమకొండ కుమార్‌పల్లిలో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే, ముందస్తు అడ్మిషన్లు నిర్వహించిన, కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఇంటర్ బోర్డు ఇప్పటివరకు చాలాసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, డిఐఈ ఓ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ప్రైవేటు జూనియర్ కాలేజీలు క్లాసులు నిర్వహిస్తుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆ కాలేజ్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇంటర్ బోర్డు ప్రకటించిన నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో తరగతులు నిర్వహిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేసి అధిక ఫీజులను వసూలు చేసిన, అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా ఉండటం వల్లే, ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నా రని, ఇంటర్ అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను దోచుకుంటున్న ప్రభుత్వం, అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, డీఐఈఓను విధుల నుంచి తొలగించాలని, ఇంటర్ బోర్డు కమిషనర్, సెక్రెటరీ కి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తిరుపతి తెలిపారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, సుమంత్ ,రవితేజ, అఖిల్, మధుమేష్, అనిల్, రాజు, శ్రీకాంత్, కిరణ్, అశోక్‌లు పాల్గొన్నారు.

మిత్రుడికి 'పూర్వ విద్యార్థుల' చేయూత



నవతెలంగాణ-వేలేరు

హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామానికి చెందిన జక్కుల సంపత్ మాతృమూర్తి జక్కుల భాగ్యమ్మ ఈనెల 11న గుండెపోటుతో మృతిచెందింది. గురువారం సంపత్‌కు తోటి మిత్రులు చేయూతనందించారు. 2022 బ్యాచ్ పదవ తరగతి సంపత్ స్నేహితులు కుటుంబాన్ని పరామర్శించి ఆమె మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం సంపత్ కుటుంబానికి మిత్రులందరూ కలిసి రూ.7010 ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్‌లోనూ ఆపదలో ఉన్న తోటి విద్యార్థులను ఆదుకునేందుకు ముందుంటామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీనువాస్, రా జిరెడ్డి, రాజేందర్, ప్రసాద్, నక్క రాజు, జక్కుల సంపత్, నూనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో జలదానం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

బాల వికాస స్వచ్ఛంద సంస్థ సేవా ఆధ్వర్యంలో మండ లంలోని చింతలపల్లిలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్ హాజరై మాట్లాడుతూ ఎండకాలంలో పేదలకు మంచినీరు అందించడానికి బాలవికాస సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాలావికాస ప్రతినిధులు పద్మజ, రమ, మాజీ సర్పంచ్ గిరిజ బై, శోభ, రజిత తదితరులున్నారు.

హసన్‌పర్తిలో ద్విచక్ర వాహనం చోరీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలో గురువారం తెల్లవారు జామున ఓ గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని అపహరించుకు పోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది. హసన్ పర్తి బస్టాండ్ లో ఓ చికెన్ సెంటర్ ముందు ఏర్పాటు చేసిన సీసీ కెమెరా పుటేజి చూస్తే బైక్ చోరీ చేసిన వ్యక్తి చాకచక్యం పలువురిని అబ్బురపరిచే విధంగా ఉంది. వివరాల్లోకి వెళితే.. హసన్ పర్తి బస్టాండ్ సెంటర్లో స్నేహ చికెన్ సెంటర్ ఎదురుగా ద్విచక్ర వాహనం పార్క్ చేసి ఉంది. అయితే గుర్తు తెలియని వ్యక్తి ఆ బైక్ ను అపహరిం చేందుకు అక్కడకు చేరుకున్నాడు.

ప్రధాన రహదారి కావడంతో మొదటగా ఆ వ్యక్తి ద్విచక్ర వాహనం వద్దకు చేరుకొని బైక్ దొంగిలించేందుకు వీలు అవుతుందో.. లేదో జాగ్రత్తపడ్డాడు. అతన్ని ఎవరైనా చూస్తున్నారా? లేదా అని గమనించిన ఆ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని అపహరించిన తీరు వాహన యజమానిని విస్మయానికి గురిచేసింది. వెంటనే సీసీ పుటేజి సహాయంతో పోలీసులను ఆశ్రయించి ద్విచక్ర వాహన చోరీ పై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని పాతాళానికి తొక్కాలి

- భూ బకాసురుడు ఆరూరి రమేష్‌ను ఛీ కొట్టిన వర్ధన్నపేట ప్రజలు
- వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య



నవతెలంగాణ-హన్మకొండ

బీజేపీని, ఆరూరి రమేష్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో పాతాళంలోకి తొక్కాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రజలు కొట్టిన దెబ్బ సరిపోలేదు మళ్ళీ ఇప్పుడు కొట్టె దెబ్బతో మళ్ళీ రావాలంటే భయపడాలన్నారు. సొంత ఊరుకి సొంత ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం తన అదృష్టం అన్నారు. తానులోకల్... నాన్‌లోకల్ వర్ధన్నపేట ప్రజలకు తెలుసు అన్నారు. ఆరూరి రమేష్‌ను పెద్దపులి అంటున్నారు కానీ పెద్దపులి కాదు గుంటనక్క అన్నారు. వర్ధన్నపేటలోని భూములు, గుట్టలు కబ్జా చేసి ఆరగించి అది అరగకముందే పార్లమెంటు నియోజకవర్గం మీద పడ్డారని ఎద్దేవ చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని బీజేపీ మారుస్తా అంటుంది అలాంటి పార్టీ మనకు అవసరమా అన్నారు. నిత్యం కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం గడిపే పార్టీలు దేశానికి ప్రమాదకరమన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల ఆడబిడ్డగా అడుగుతున్నా అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తను వర్ధన్నపేట వ్యక్తినే కానీ ఎప్పుడు వర్ధన్నపేట నుండి పోటీ చేయలేదు కానీ వర్ధన్నపేట అభివద్ధిలో తన పాత్ర ఉందన్నారు. కొంతమంది వ్యక్తులు కడియం కావ్య లోకల్ కాదు అంటున్నారు ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే ఉద్యోగం చేసిన బిడ్డ ఎలా లోకల్ కాకుండా పోతుందని ప్రశ్నించారు. ఆరూరి రమేష్‌కు చిన్న మెదడు చితికిపోయింది అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు. రాజకీయానికి సేవ చేయడానికి రావాలికానీ ఆరూరి రమేష్ వ్యాపారాలు విస్తరించుకోవడానికి వచ్చాడని అన్నారు.

దేశంలో బీజేపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలపై దాడులు జరుగుతున్నాయని బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో లౌకిక వాదం లేకుండా చేస్తారన్నారు. ఇప్పటికే సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చేసుస్తున్నారని కానీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎలాంటి మచ్చ లేని కడియం కుటుంబంలోని కడియం కావ్యకు ఓటు వేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కార్యకర్తలను కోరారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకటరామ్ నర్సింహారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, కో-ఆర్డినేటర్ కుందూరు వెంకటరెడ్డి, నాయకులు నమిండ్ల శ్రీనివాస్, వీసురేందర్‌రెడ్డి, కనపర్తి రాజు, కనపర్తి కిరణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రవళిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆనంద్ కుమార్, బొడ్డు సునీత, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం : రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ పార్టీ త్వరలో కేంద్రంలో అధికారం చేపట్టడం ఖాయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలం నీరు కుళ్ళు పార్టీ అధ్యక్షుడు కిన్నెర ప్రేమ్ చందు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు గురువారం రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో హనుమకొండలోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ, పరకాల ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా వంద రోజుల్లోనే 5 గ్యారెంటీ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదే అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే నిరుపేద కుటుంబాల కోసం దేశవ్యాప్తంగా ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్‌లు రాష్ట్ర ప్రజలను మోసంచేస్తున్నాయన్నారు. పార్టీలో చేరిన వారిలో అర్షం రాజేందర్, మేడ రామస్వామి, సిద్ధ బిక్షపతి, అర్షం సతీష్ కుమార్, పసుల దామోదర్, పోతారాజు ప్రభాకర్, పిట్టల రమేష్, అర్షం చంద్ర మొగిలి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడెపాక కుమార్, మండల నాయకులు పొనుగోంటి సత్యనారాయణ, వార్డుసభ్యులు రాజకుమార్, పొనుగోటి కోఠి, కిన్నెరా రాజేందర్, అన్నదాత కుమార్, అర్షం కుమార్, శోభన్, పిట్టల రాజేందర్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయండి

- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

అభివద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్రస్థాయి పరిశీలనక్రమంలో నగరంలో స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా వరద నివారణ నిమిత్తం పోతననగర్ ప్రాంతంలో చేపట్టి కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులలో వేగంపెంచాలని అధికారులను ఆదేశించారు. అజర హాస్పిటల్ ప్రాంతంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించి స్లాబ్‌పనులు పూర్తి అయినందున ర్యాంపు, సైడ్‌వాల్స్ నిర్మించాలన్నారు. అలంకార్ వద్ద పూర్తి అయిన జంక్షన్ పనులను కమీషనర్ పరిశీలించారు. టీటీడీ జంక్షన్ ఏర్పాటు పూర్తయినందున బ్యూటి ఫికేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. నయీంనగర్ బ్రిడ్జి ద్ద కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి బల్దియా చే కొనసాగించబడుతున్న పైప్ లైన్ షిఫ్టింగ్ పనులను, ఆర్అండ్‌బీ వారిచే చేపట్టబడిన బ్రిడ్జి తొలగింపు (కూల్చివేత) పనులను, నయింనగర్ నుండి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కమీషనర్ పరిశీలించారు. అదేవిధంగా రాజాజీనగర్ వద్ద పాత కల్వర్టుస్థానంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన కల్వర్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జవహర్‌నగర్‌లో అప్రోచింగ్ పనులు రిటెయింగ్‌వాల్స్ ర్యాంప్స్ పనులను వెంటనే పూర్తి అయ్యేలా చూడాలన్నారు. వడ్డేపల్లి జంక్షన్‌లో సుందరీకరణ పనులు కొనసాగుతు న్నందున అట్టి పనులను త్వరితంగా పూర్తి చేయాల ని ఫాతిమా జంక్షన్ వద్ద నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయినందున బ్యూటీఫికేషన్ పనులు పూర్తి చేయాలని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, టీపీఎస్ బషీర్, ఏఈలు హరి కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విభేదాలు వీడుతారా? భుజం భుజం కలుపుతారా ?

కాంగ్రెస్ గూటికి తిరిగి చేరుకున్న రడం భరత్

నవతెలంగాణ-గీసుగొండ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి పాలనా పగ్గాలు దక్కించుకున్న బీఆర్ఎస్ మంచి జోరుమీద ఉంది. భారీగా నాయకులను తమ పార్టీ లో చేర్చుకుంటూ ఇతర పార్టీలను దాదాపుగా ఖాళీ చేసేస్తోంది. అలాంటి పరిస్థితుల్లో పరకాల నియోజకవర్గం పరిధిలోని గీసుకొండ మండలం లో.. 2018లో ఉత్సాహవంతుడైన రడం భరత్ అధికారపార్టీని కాదని మరీ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు. అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరాడు.తొలినాళ్ళలో ఇనగాలతో సన్నిహితంగా మెలిగిన భరత్, తర్వాత క్రమంగా కొండా సురేఖ-మురళీ దంపతులకు దగ్గరయ్యాడు. గీసుకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే గీసుకొండ కాంగ్రెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారాడు. పార్టీలకతీతంగా న్యాయం కోసం పని చేసే నాయకుడిగా అతడు మంచి పేరు తెచ్చుకున్నాడు.



అధ్యక్ష పదవి పోవడంతో..

గీసుకొండ కాంగ్రెస్ పార్టీకి దాదాపు పర్యాయపదంగా మారిన భరత్ 2022లో గ్రూప్ రాజకీయాల కారణంగా అనూహ్యంగా మండల పార్టీ అధ్యక్ష పదవిని కోల్పోయాడు. కొండా దంపతులు వరంగల్ తూర్పు నియోజకవర్గానికి మారడంతో.. ఇనగాల పావులు కదిపి భరత్ కు ప్రాధాన్యం తగ్గించాడు. తన అనుకూల నాయకుడిని గీసుకొండ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేశాడు. అదే సమయంలో అధికార పార్టీ నేతలూ భరత్ ను లక్ష్యంగా చేసుకొని అనేక రూపాల్లో ఇబ్బందిపెట్టారు. ఇక తన అనుచరుల నుండీ ఒత్తిడి పెరగడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో భరత్ బీఆర్ఎస్ పార్టీలో చేరాడు. కానీ అప్పటికే అక్కడ పాతుకుపోయిన కొందరు స్థానిక నేతలు ఆ పార్టీలో భరత్‌కు సరైన ప్రాధాన్యం దక్కకుండా పక్కా ప్రణాళికలు అమలు చేశారు.

కొండా పిలుపుతో..

రాష్ట్రంలో నిరుడు రాజకీయ సమీకరణాలు అనూహ్యంగా మారి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పరకాలలోనూ ఆ పార్టీ తరఫున రేవూరి ప్రకాశ్ రెడ్డి గెలుపొందారు. మరోవైపు కొండా సురేఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో రడం భరత్ నమ్మకంగా పనిచేసిన తీరును గుర్తు పెట్టుకున్న కొండా సురేఖ-మురళీ దంపతులు అతన్ని తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

భరత్ రావద్దని..

ప్రస్తుతం పరకాలలో కాంగ్రెస్ గ్రూపులుగా విడిపోయి ఉంది. ముఖ్యంగా గీసుకొండలో పార్టీ 3-4 వర్గాలుగా విడిపోయింది. వాటిలోని అత్యధిక మంది చోటా నాయకులకు భరత్ తిరిగి కాంగ్రెస్ పార్టీకి రావడం ఇష్టం లేదు. భరత్ వస్తే మండలంలో పార్టీ మొత్తం అతని చేతుల్లోకే పోతుందన్నది వారిలో ఎక్కువ మందిభయం. అందుకే అతడి రాకను అడ్డుకునేందుకు చాలా ప్రణాళికలు రచించారు.ఇక తన దగ్గర కాకుండా కొండా సమక్షంలో పార్టీలోకి వచ్చేందుకు భరత్ ఇటీవల సన్నాహాలు చేసుకోవడం ఎమ్మెల్యే రేవూరికి కూడా కొంత ఆగ్రహం తెప్పించినట్లు సమాచారం.

అదే క్రమంలో పరకాలలో భరత్ పై కేసు అయ్యినట్టు కాంగ్రెస్ కార్యకర్తలు అనుకుంటున్నారు.అయితే ఎట్టకేలకు అన్ని అడ్డంకులు దాటుకొని భరత్ తాజాగా గురువారం నాడు పార్టీలోకి 400 మందిపైగా తన అనుచరులతో కలిసి వరంగల్ లోని హబీబియా ఫంక్షన్ హాల్లో కొండా సమక్షంలో కాంగ్రెస్ లోకి తిరిగి చేరాడు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా మండలంలోని కాంగ్రెస్ వర్గాలన్నీ కలిసి పని చేయాలని.. కొండా వర్గం, రేవూరి వర్గం, ఇనగాల వర్గం అనే భేదభావాలు లేకుండా ఉమ్మడిగా పార్టీ బలోపేతం కోసం పని చేయాలని పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు. వారి కోరిక ఎంతవరకు నెరవేరుతుందో చూడాలి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

- ఎస్సార్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ అర్చన రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎదిగి సమాజ వికాసానికి దోహదపడాలని ఎస్సార్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.అర్చన రెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు నిర్వహిస్తున్న రెండు రోజుల ప్రోగ్రాం సంరంభ్ - 2024 స్టూడెంట్ ప్రోగ్రాం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. మొదటి సంవత్సరం ఈసీఈ విద్యార్థులు ఈ ప్రోగ్రాంని నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులలో నైపుణ్యా లు మెరుగుపడి సమాజానికి దోహదపడే అనేకమైన ప్రాజెక్టుల రూపకల్పనకు వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల నుండి అనేక మంది విద్యార్థులు అనేక ఆక్టివిటీస్ లలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్‌అఫ్‌స్టూడెంట్స్ డాక్టర్ ఏవివి.సుధాకర్, డీన్ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ రామ్‌దేశ్‌ముఖ్, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ సందీప్ భట్టాచార్య, ఇసిఇ ఫాకల్టీ మెంబెర్స్ పాల్గొన్నారు.

డాక్టర్ విజేత స్కిన్ అండ్ ఎస్తెటిక్స్ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి సురేఖ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ బాలస ముద్రంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ విజేత స్కిన్ అండ్ ఎస్తెటిక్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. స్కిన్ కేర్ కు సంబంధించిన ఉపకరణాలను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ విజేత మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరంలో మొట్టమొదటి సారిగా అధునాతన పరికరాలతో కాస్మటాలజీ, డెర్మటాలజీ, కాస్మెటిక్ సర్జన్, బొటాక్స్, ఇండక్టర్స్, హెయిర్ ట్రీట్మెంట్‌లలో వైద్య సేవలు అందించేందుకు అన్ని సౌకర్యాలతో నిర్మించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

యజమానులు తమ పశువులకు గాలికుంటు టీకాలను వేయించాలని పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ మంజువాణి అన్నారు. గురువారం వడ్డేపల్లి పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన టీకాల కార్యక్రమానికి ఆమె హాజరై ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాలికుంటు వైరస్ టీకాలను తమ పశువులకు వేయించాలని పాడి రైతులకు సూచించారు. ఈ వ్యాధి వ్యాపించిన పశువులలో అధిక జ్వరం రావడం పశువులు మేత తినకపోవడం వలన రోజు రోజుకు క్షీణించి పాల దిగుబడి తగ్గి రైతుకు నష్టం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకట్‌నారాయణ, డాక్టర్ బాలకృష్ణ, డాక్ట ర్ శ్రీనివాస్, డాక్టర్ రవి కుమార్, వడ్డెపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది రాకేష్, యాదలక్ష్మి, కొమురయ్య, ఆకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రాజక్క కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోయి ప్రా ణాపాయ స్థితిలో ఉన్న రాజక్కను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. మండలంలోని పత్తిపాకకు చెందిన కావటి రాజక్కను గురువారం ఏబిఎస్ఎఫ్ నాయకులు కొంగర రాజశేఖర్, ప్రమోద్, తరుణ్, నరేష్‌లు ఆమెను పరామర్శించారు.

నియోజకవర్గాల వారీగా ఎన్నికల సామగ్రి పరిశీలన



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ఎలక్షన్ సెల్‌లోని ఎన్నికల సామాగ్రిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం పరిశీ లించారు.ఈ సందర్భంగా ఎన్నికల సామా గ్రిని పర్యవేక్షించి, సంబంధిత వివరా లను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం ఎన్నికల సామాగ్రిని పకడ్బందీగా పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ఎన్నికల సామాగ్రిని ఎప్పటికప్పుడు వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు. అలాగే ఎన్నికల సామగ్రిని తనిఖీ చేసి, సంబంధించిన సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సామాగ్రి నోడల్ అధికారి కుమారస్వామి, ఏవో రవీందర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంబంధిత ఎలక్షన్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

పోలీస్ స్టేషన్‌లో సీపీ తనిఖీ



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

మే 13న జరిగే పార్లమెంటు ఎన్ని కలు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని వరంగల్ సిపి అంబర్ కిషోర్ జా ఆదేశించారు. గురువారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ను సంద ర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని, ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రధానంగా ఎన్నికల నిర్వహణపై దష్టి పెట్టాలని, తనిఖీలను ముమ్మరం చేసి అక్రమంగా తరలించే నగదు సొమ్మును స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పర్యవేక్షణ

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్

నవతెలంగాణ-రఘునాథపల్లి

రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, ఖిలాషాపూర్, కుసుమబాయి తండా గ్రామ పంచాయతీల పరిధిలో గల తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేసవి కాలం దష్ట్యా తాగునీరు అందించే వనరులను ఆయన పరిశీలించి, సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఇప్పటికే రూపొందించిన తాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను తనిఖీ చేసి, బడ్జెట్ అంచనా వ్యయానికి సంబంధించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పక్కా ప్రణాళికతో మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఎస్డీఎఫ్ కింద మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను పర్యవేక్షించి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో డీఈఓ రాము, రఘునాథపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మీపతి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిపక్ష నాయకులకు అవగాహన లోపం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కులాంతర వివాహం చేసుకుంటే కులం మారదనే సోయి కూడా లేదని, ప్రతిపక్ష నాయకులకు అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని ఉమ్మడి జిల్లా కులాంతర వివాహ సంఘం అధ్యక్షుడు పెసరు సారయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకుంటే కులం మారదనే కనీస అవగాహన లేదని అన్నారు. కాంగ్రెస్ బలపరచిన వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను రాజకీయంగా ఎదుర్కోలేక పసలేని, పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఏసామాజిక వర్గంలోనైనా కులాంతర వివాహం చేసుకున్నట్లైతే తండ్రి కులమే వర్తిస్తుందని అన్నారు. ఆరోపించే నాయకులు కులాంతర వివాహాలు చేసుకున్న వారిని కించపరచినట్లేనని అన్నారు. ఇప్పటికైనా డా. కడియం కావ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని కులాంతర వివాహాలు చేసుకున్న కుటుంబాలను ఏకం చేసి తిరగబడతామని హెచ్చరించారు. ఉన్నత చదువులు చదివి, వైద్య రంగంలో ఎదిగిన డా. కావ్య నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూత, అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు చేస్తూ, వరంగల్ ప్రాంతానికి నిరాడంబరతతో సేవ చేస్తుంటే, ఓర్వలేక అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ గన్ను నరసింహులు, కులాంతర వివాహ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెసర సారయ్య, జిల్లా నాయకులు చిలగాని రాకేష్, మండల అధ్యక్షుడు సముద్రాల రాజు, నీలగట్టయ్య, గట్టు రమేష్, జీడి రమేష్, అంబటి కిషన్ రావు, స్వామి నాయక్, తాటికొండ యాదగిరి, గుర్రం పాతి కుమార్, ఎంపీటీసీ రాజు, గోనెల వెంకన్న, పున్నం నాగరాజు, చేరాలు, వెంకటస్వామి, యండీ ఖలీం, తదితరులు పాల్గొన్నారు.



కడియంను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ లింగాలఘనపురం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేందర్, బోయిని రాజు, దామర నాగరాజు, బత్తిని అశోక్, రాజేశ్వర్, ఆనంద్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు 'సతీష్‌రెడ్డి' సాయం

బచ్చన్నపేట : మండలంలోని కొడవటూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి గురువారం నడిగట్టు మల్లయ్య, మేక ఎర్రబీరు మల్లయ్య, ఆత్మారి మల్లమ్మ, ముక్కెర ఐలయ్యలు మృతి చెందగా వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డికి ఆయా కుటుంబాల సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మినలాపురం కనకయ్య, సీనియర్ నాయకులు కరికె కరుణాకర్, ఏళ్ల యాకం రెడ్డి, కందారం కనకాచారి, మల్లం రాజమల్లయ్య, పుర్మ రామ్‌రెడ్డి, దండగుల యాదగిరి, యేషబోయిన బాల సిద్దులు, కట్ట సిద్ధి లింగం, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం గెలుపు చారిత్రాత్మక అవసరం

రాష్ట్ర అభివద్ధికి రేవంత్‌రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం

మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-జనగామ

మేధావులు, విద్యావంతులు,దేశాభివద్ధిని దష్టిలో పెట్టుకొని, దేశం విచ్ఛిన్నం కాకుండా ఉండాలంటే, లౌకిక వాదాన్ని గెలిపించేలా కషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జనగాం లోని విజయ ఫంక్షన్ హాల్ లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి,ప్రేమ సేవా సదన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన జరిగిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీ కలలు కన్న కలలను సాకారం చేసే ప్రధానిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతిపేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడమనేది ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయమన్నారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్‌లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టీఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు.

సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టీఐ కార్యకర్తలు నిత్యం కషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టీఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుల గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టీఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొనడం హర్షనీయమన్నారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేసి, తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

అనంతరం సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాద కష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండాలంటే, ఆర్టీఐ కార్యకర్తలు కీలకమని, త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో ఆర్టీఐ కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మాజీ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్, పంచాయత్ రాజ్ ఎంఎ కరీం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అధికారుల్లో అవినీతి తగ్గిగిందని, చట్టం అమలుకు ప్రతి ఒక్కరూ కషి చేసి ,పారదర్శకత కు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కన్నా పరశురాములు, అడ్వకేట్ ఎ.ఉమాపతి, రిటైర్డ్ తహసీల్దార్ బాగిర్తి వెంకటేశ్వర్లు,నీలం స్వామి,రహమాన్, సదా నందరావు ,సమాచార హక్కు వికాస సమితి జిల్లా,మండల అధ్యక్షులు నీలం రవి, నీల గోపాల్,వరంగల్ జిల్లా అధ్యక్షులు సాదుల పూర్ణచందర్,చౌడే మహేందర్, శ్రీరామ్, మల్లేశం, మహమ్మద్‌గౌస్, పోతు గంటి సంపత్, చింతకింది వెంకటేశ్వర్లు, బాబు, కుడుదుల యాదగిరి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీకాంత్, రామకష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

రాజకీయ పార్టీలు సహకరించాలి

పార్టీలన్నీ ఎన్నికల ఏజెంట్లను నియమించుకోవాలి

ఈ నెల 26 నుండి ఓటర్లకు ఓటర్ పోల్ చిట్టీల పంపిణీ

వరంగల్ ఎంపీ నియోజకవర్గం ఏఆర్ఓ, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-పాలకుర్తి

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని పాలకుర్తి నియోజకవర్గం ఏఆర్ఓ, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి ఈవీఎంలు,వివి ప్యాడ్ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో రోహిత్ సింగ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల నిబంధనలను పాటించి అధికారులకు సహకరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలన్నీ గ్రామాల్లో ఎన్నికల బూతులకు ఏజెంట్లను నియమించు కోవాలని వారి జాబితాను త్వరితగతిన అందజేయాలని సూచించారు. ఈనెల 26 నుండి పాలకుర్తి నియోజకవర్గంలో బూతు లెవల్ ఆఫీసర్ల ద్వారా ప్రతి ఓటరుకు ఓటరు పోల్ చిట్టీలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఓటరుకు పోల్ చిట్టీలు అందలేదని ఫిర్యాదులు వస్తే బిఎల్ఓ లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈవీఎంలతో పాటు వివి ప్యాడ్ లను జనగామ జిల్లా కేంద్రం నుండి నేడు పాలకుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు తరలించి స్ట్రాంగ్ రూములో భద్రపరుస్తామని, రాజకీయ పార్టీల నాయకులు క్రమ సంఖ్యను నమోదు చేసుకొని పరిశీలించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్, ఎలక్షన్ డిటి రామారావు, ఆర్ఐ రాకేష్, ఎలక్షన్ సూపరిండట్ శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

గత ప్రభుత్వ నిర్లక్ష్యమే రైతులకు శాపం

కాలువ మరమ్మత్తులను పట్టించుకోని ఎర్రబెల్లి

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదం, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నిర్లక్ష్యమే రైతులకు శాపంగా మారిందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని కోతులాబాద్, స్టేషన్‌ఘన్పూర్ మండలం కోమటిగూడెం, బోయినిగూడెం గ్రామాలను సందర్శించి దేవాదుల వరద కాలువతో పాటు 4 ఎల్,5 ఎల్ డిస్ట్రిబ్యూటరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, రైతులను ఆదుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు కమిషన్ల కోసం కక్కుర్తిపడ్డారు తప్ప కాలువల మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలతోనే దేవాదుల వరద కాలువల్లో మూడు నుండి నాలుగు ఫీట్ల వరకు పూడిక కూరుకుపోయిందని తెలిపారు. స్టేషన్ఘన్పూర్ రిజర్వాయర్ నుంచి దేవాదుల వరద కాలువ ద్వారా 4 ఎల్ వరద కాలువకు వచ్చే నీటి ప్రవాహం తగ్గిందని తెలిపారు. వరద కాలువకు ఇరువైపులా ముళ్ళ చెట్లు ఉండడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రైతులను ఆదుకునేందుకు వరద కాలువ మరమ్మతులు చేపట్టామని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.కోతులాబాద్ తిరుమలగిరి గూడూరు, నర్సింగాపురం గ్రామాలకు చెందిన సాగునీరు అందించాలని కోరడంతో ఎమ్మెల్యే స్పందించారు. దేవాదుల ప్రధాన కాలువతో పాటు ఉపకాల వల నిర్మాణాలు మరమ్మతులు చేపట్టి సాగునీరు అందించేలా కషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. కాలువల నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఖండించారు. ఎవరి పాలన ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని, గురిగింజ సామెతను గుర్తు చేశారు. ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని, పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలు నియంత పాలనకు చరమగీతం పాడిన తీరు మారలేదని విమర్శించారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. రుజువులేని ఆరోపణలు విమర్శలు చేస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో తిరగనివ్వరని స్పష్టం చేశారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గీరగాని కుమార స్వామిగౌడ్, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు జలగం కుమార్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, ఈరవెన్ను, తీగారం, తిరుమలగిరి, గూడూరు మాజీ సర్పంచులు కొమురోజు సోమన్న, ముస్కు నిర్మల చంద్రబాబు, పోగు శ్రీనివాస్, బక్క పుల్లయ్య, మాచర్ల పుల్లయ్య, ఈరవెన్ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మ గాని భాస్కర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, నాయకులు పెనుగొండ రమేష్, మామిండ్ల ఫోనెక్స్ యాకన్న, ఏదునూరి మదర్, అశోక్, శ్రీనివాస్, అంజిరెడ్డి, స్వామి, కుమార్ పాల్గొన్నారు.

ఆటపాటలతో అంగన్‌వాడీలో బోధన



నవతెలంగాణ-రఘునాథపల్లి

ఆటపాటలకు విద్యనభ్యసించినప్పుడే విద్యార్థుల్లో శారీరక, మానసిక ఏర్పడుతుందని అంగన్‌వాడీ సూపర్వైజర్ సరస్వతి అన్నారు. గురువారం మండలంలోని రామరాయనిబండ్ల గ్రామంలో అంగన్‌వాడీ స్కూల్‌డే కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ సూపర్వైజర్ సరస్వతి హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించారు. దీని వల్ల పిల్లలలో శారీరక, సామాజిక వ్యక్తిగత, మేధో వికాసం భాష అభివద్ధి జరుగుతాయని తెలిపారు. చిన్నారులతో అంగన్వాడి కార్యక్రమాల ప్రదర్శన చేయించినట్టు పేర్కొన్నారు. తదనంతరం పిల్లల అభివద్ధి పరిశీలన కార్డ్సను తల్లులకి అందజేశారు. కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.



నేటి సీపీఐ(ఎం) బహిరంగ సభను విజయవంతం చేయాలి

జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ జనగామ

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ నామినేషన్ కార్యక్రమాన్నికి వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గురువారం జనగామ పట్టణంలో పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ పట్టణ కమిటీ సమావేశానికి పార్టీ జిల్లాకార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం భువనగిరిలో భారీరోడ్డుషో, బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 19న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జనగామ నియోజకవర్గ నుండి గ్రామ, గ్రామాన వేలాదిమంది ప్రజలు భువనగిరి పట్టణానికి తరలిరావాలని కోరారు.ఈ నెల 19న భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ నామినేషన్ సందర్భంగా భారీ రోడ్‌షో, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.



కొమ్మూరిని కలిసిన కిరణ్ కుమార్‌గౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గురువారం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంగౌడ్ కుమారుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో నాగపురి రాజలింగంగౌడ్‌తో పాటు ఆయన కుమారుడు కిరణ్ కుమార్‌గౌడ్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అలాగే మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న భువనగిరి పార్లమెంటు విస్తతస్థాయి కార్యకర్తల సమావేశంలో మునుగోడు శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసినట్లు కిరణ్ కుమార్‌గౌడ్ తెలిపారు. పదేండ్లు నియోజకవర్గంలోని కార్యకర్తలకు, ప్రజలకు ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందేలా చేస్తూ, అందుబాటులో ఉంటూ కిరణ్ కుమార్‌గౌడ్ తండ్రి రాజలింగంగౌడ్ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు.జనగామ నియోజకవర్గంతో పాటు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తనవంతు కషి చేస్తానని కిరణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.



డిఎఫ్‌సి ఫుడ్ కోర్ట్ బేకరీ సీజ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వినియోగదారుల నుండి అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేయగా గడువు దాటిన లిక్విడ్ ను కేక్ లో తయారీలో ఉపయోగిస్తున్నట్లు తేలడంతో జిల్లా కేంద్రంలోని డిఎఫ్సి ఫుడ్ కోర్టు అండ్ బేకరీ ని సీజ్ చేసినట్టు జిల్లా ఆహార పరిరక్షణ అధికారి చేవూరి కష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కారవిల్ అనే లిక్విడ్ ను కేకుల తయారీలో వినియోగిస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. దాంతోపాటు దిల్కుష్, క్రీమ్ బన్ షాంపిళ్లను సేకరించి రాష్ట్ర ఆహార ప్రయోగశాల హైదరాబాద్కు పంపించామని పేర్కొన్నారు. సదరు బేకరీ యజమానికి 5000 జరిమానా విధించి మున్సిపల్ అధికారులు బేకరీ ని సీజ్ చేశారన్నారు. జిల్లాలో ఆహార వ్యాపార నిర్వాహకులు హెూటల్స్, బేకరీలను, రెస్టారెంట్లను పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించాలని, లేనిపక్షంలో చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మధు సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్‌సీసీలో వందశాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల 2022-24బ్యాచ్ ఎన్‌సీసీ మొదటిసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఎ సర్టిఫికేట్ పొందడం గర్వకారణంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలల్లో టెన్ టీ బీఎన్ ఎన్ సిసి వరంగల్ నుంచి హవల్దార్ విజయ్ బిరదార్, ఉమేష్ గుప్తా విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎఎన్ఎం కష్ణ, ఉపాధ్యాయులు ఖాజా, మహేష్, సరిత, మాధవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ పరిశీలకులు రాక

నవతెలంగాణ-మహబూబాబాద్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో 16-మహబూబాబాద్ పార్ల మెంటరీ పరిధిలోని అభ్యర్థుల, ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమిషన్ కేటా యించిన ఎన్నికల వ్యయ పరిశీల కులు ఉమాకాంత త్రుపాటీ జిల్లాకు చేరుకున్నారు. గురువారం పట్టణంలోని ఆర్.అండ్ బి అతిథి గహంలో జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్‌లతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమాకాంత త్రుపాటీను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

ఏజెన్సీలో గాలి బీభత్సం

నవ తెలంగాణ-గూడూరు



మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో గురువారం గాలి వాన బీభత్సం సష్టించింది. ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలైన మట్టేవాడ నేలవంచ కొంగరగిద్ద ఉట్ల గ్రామాలలో గాలి బీభత్సం సష్టించింది దీంతో చేతికొచ్చిన వరి పంట ధ్వంసమైంది. ఉట్ల, మట్టెవాడ గ్రామాల రోడ్డుల మధ్య చెట్లు పడ్డాయి. ఓ ఇంటిపై పెద్ద చెట్టు కూలింది. ఒక్కసారిగా వీధులు రావడంతో గిరిజన ప్రజలు ఆందోళన చెందారు. మండలంలోని గూడూరు, మచ్చర్ల, దామరవంచ, బొల్లపల్లి గ్రామాలలో ఈదురు గాలులు జోరగా వీచాయి. నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



సాధారణ ప్రసవాలు పెంచాలి

డీఎంహెచ్ఓ కళావతి భాయ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లావ్యాప్తంగా అన్ని పీహెచ్సీలలో సాధారణ ప్రసవాలు పెంచాలని డీఎంఅండ్ హెచ్ ఓ కళావతి భాయ్ ఆదేశించారు. రాష్ట్ర కుటుంబ సంక్షేమ. శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ ఐ.డి.ఓ.సిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్స్‌తో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెంచాలని ఆదేశించారు , సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని,రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని, టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు ఈ వేసవి కాలంలో ఓ ఆర్ ఎస్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, బయట పనులకు వెళ్లేవారు ఉదయం 10 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల తర్వాత మాత్రమే పనులను చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో, మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ వో లు, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు , డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపైనే ధాన్యం ఆరబోత

ప్రమాదాలకు నెలవు, పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పెద్దవంగర

రోడ్లపై రైతులు ధాన్యం కుప్పలు ఆర బోస్తుండటంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రధాన రహదారులపై వరి ధాన్యం కుప్పలు ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్నాయి. రైతులు ఇష్టానుసారం రోడ్డుపై ధాన్యం కుప్పలు రోజుల తరబడి ఆరబోస్తుండటంతో ప్రమాదాలకు మరింత ఊతమిస్తోందని వాహనాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దవంగర మండల పరిధిలోని ఉప్పెరగూడెం గ్రామంలో రోడ్డులో అడుగడుగునా ధాన్యం ఆరబెడుతున్నారు. గ్రామం నుండి నాంచారి మడుర్ వెళ్ళే రహదారి పై దాన్ని ఆరబోస్తున్నడంతో వాన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం మూల ముడతలు కూడా చూడకుండా దాన్ని అరబోయడంతో ప్రమాదాలకు నెలవు గా మారింది. రోజంతా ఆరబోసిన ధాన్యం సాయంత్రం కాగానే ఎక్కడిక్కడే కుప్పలుగా చేసి మరుసటి రోజు ఉదయాన్నే మళ్లీ ఆరోబోస్తున్నారు. రాత్రంతా ధాన్యం కుప్పలు అక్కడే ఉంచడంతో చీకట్లో కుప్పలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బంజారాల పట్ల పార్టీల చిన్న చూపు

నవతెలంగాణ-గార్ల

బంజరా నాయకుల పట్ల రాజకీయ పార్టీలు చిన్న చూపు చూడటం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు ఏ బ్లాక్ మాజీ అధ్యక్షుడు జర్పుల భీముడునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భీముడు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి ఆహర్నిశలు కషి చేసినప్పటికీ కొందరు నాయకులు కనీస గుర్తింపు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నాయకులు పార్టీ పదవులతో పాటు ప్రజాప్రతినిధులుగా తమ సేవలను అందించారని, కాంగ్రెస్ పార్టీ లో దశాబ్దాలు ఉన్న నాయకులు అయా రాజకీయ పార్టీలు పట్టించుకోక పోవడంతో గత్యంతరం లేక పార్టీలు మారాల్సిన పరిస్థితి ఏర్పడిందని అందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎందరో బంజారా నాయకులకు అందలమెక్కించిందని, పార్టీ నమ్ముకున్న వారికి ఏనాడు అన్యాయం చెయ్యలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠను కాపాడేందుకు ప్రతి కార్యకర్త తమవంతు కషి చేయాలని భీముడు నాయక్ కోరారు. ఈ సమావేశంలో మండల మాజీ ఎంపీపీ బానోత్ అర్జున తదితరులు పాల్గొన్నారు.

రాములు మృతి ఐఎఫ్‌టీయుకు తీరని లోటు

నవతెలంగాణ-గార్ల

న్యూ డెమోక్రసీ పార్టీ,ఐ ఎఫ్ టియు నాయకులు బుచ్చి రాములు మృతి విప్లవ ఉద్యమానికి తీరని లోటని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శులు జడ సత్యనారాయణ, జి.సక్రు లు అన్నారు.మండలంలోని సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన ఐఎఫ్ టి యూ నాయకులు దబ్బేటి బుచ్చి రాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఎన్ డి అధ్వర్యంలో గురువారం వేరు వేరుగా జరిగిన సంతాప సభలో వారు మాట్లాడారు.బుచ్చి రాములు ఎన్ డి పార్టీ నిర్వహించిన అనేక పోరాటాలలో చురుగ్గా పాల్గొంటూ, ఆటో డ్రైవర్ ల సమస్యలపై పోరాడే వారని ఆయన సేవలను కొనియాడారు.

కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మేడే నిర్వహించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 138వ మే డేను నిర్వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. గురువారం సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం గుణగుంట్ల రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను, చట్టాలను మార్చి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకురాడాన్ని వ్యతిరేకించాలని తెలిపారు. ప్రభుత్వం నాలుగు కోడుల ద్వారా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను మార్చి వాటి స్థానంలో కొత్తవి తీసుకొచ్చాయని అవి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేవిగా ఉన్నాయని తెలిపారు. అందులో భాగంగా ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని దినం, కనీస వేతనాల ఫార్ములాను మార్చడం. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో మరొక దాన్ని తీసుకురావడం కోసం ప్రయత్నాలు చేస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా మేడే ను విస్తతంగా జరపాలని, కార్మికులను చైతన్యం చేయడం కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని రాజు తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా మేడేను జయప్రదం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు గేరా కోటేశ్వరరావు, ముల్క మురళి, కారపాటి వెంకన్న, పానుగోటి యాదగిరి,బడేటి సైదులు, బలుగూరి శ్రీశైలం, ముదురు రాజు, గండికోట రమేష్ పాల్గొన్నారు.



15ఎంపీ స్థానాలు గెలిపించి పార్లమెంట్‌లో సత్తా చాటాలి

- ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

నవతెలంగాణ-మరిపెడ

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ 15సీట్లుతో విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ను పడగొట్టే శక్తి ఎవరికీ లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తిరుగులేని గెలుపు అందుకున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన కార్యకర్తలు, నాయకులు ఉన్నారని, కాంగ్రెస్ అంటే ఓ నమ్మకమన్నారు. దేశం కోసం కాంగ్రెస్ పార్టీ కోసం గాంధీ కుటుంబం ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడలేదని,ఆ పార్టీ గెలుపే ధ్యేయంగా అంతా కలిసి కట్టుగా పోరాడామన్నారు. గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్, మానుకోట ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశానికి రాష్ట్రానికి అత్యంత కీలకమని, నిరంకుశత్వానికి వ్యవతిరేకంగా రాష్ట్రంలో ఏవిధంగా పోరాడి బీఆర్ఎస్ ను గద్దె దించామో, అదే విధంగా దేశంలో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరముందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త 100మందితో సమానంగా పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. రాష్ట్రంలో మూడో పార్టీ ప్రాబల్యం పెంచకుండా ఉంటేందుకు, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రజాదరణ ఉన్న నాయకులను పార్టీలోనికి తీసుకుంటున్నామన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకు కార్యాచరణ ఉంటుందని, కొత్త పాత అంతా కలిసి క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. మానుకోటలో శుక్రవారం ఉదయం 10గంటలకు జరిగే ఎంపీ నామినేషన్ ప్రక్రియకు, సీఎం రేవంత్ రెడ్డి సభకు లక్షమంది తరలిరావాలని ఆకాంక్షించారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి సుమారు 30వేలకు పైగా హాజరు కావాలని సూచించారు. కొత్త పాత కలిసి వచ్చి ఈ ప్రాంత నాయకులను నాయకత్వాన్ని బలపర్చాలన్నారు.

-కేంద్ర మంత్రిగా దోర్నకల్‌ను అభివద్ధి చేశాను : ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్

మానుకోట జిల్లాకు కేంద్ర మంత్రిగా ఉన్న కాలంలో కోట్లాది రూపాయల నిధులతో డోర్నకల్ అసెంబ్లీ సెగ్మెంట్ ను సేవలందించానని, కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ మానుకోట ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ అన్నారు. తాను మంత్రిగా ఉన్న కాలంలో ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉన్నానని, అంతా ఒకే కుటుంబంగా పని చేశామని గుర్తు చేశారు. మానుకోట ప్రాంతానికి రోడ్లు, వంతెనలు, మండలానికి ఒక పాఠశాల, ట్రైబల్ గురుకులాలు వంటి ఎన్నో అభివద్ధి పనులను చేపట్టానన్నారు. ఈ ప్రాంతం మరింత అభివద్ధి చెందాలంటే తనను మరోమారు గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే రానున్న రోజుల్లో సబ్బండ వర్గాలకు సమన్యాయం దొరుకుతుందన్నారు.



అసెంబ్లీ కన్నా అధిక మెజార్టీ రావాలి : ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల కన్నా అధిక మెజార్టీ రావాలని, కార్యకర్తలు పార్టీ గెలుపునకు సైనికుల్లా పని చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నహాకం వంటివని, గ్రామీణ ప్రాంతాలు తండాల్లో నాయకులు కార్యకర్తలు కలిసి పని చేసి పార్లమెంట్లో మెజార్టీ వస్తుందన్నారు. తద్వార వచ్చే లోకల్ బాడీ ఎన్నికలకు వారిని గుర్తిస్తామన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు సుదూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను సైతం రప్పించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా చూడాలన్నారు.అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నుంచి పార్టీలో చేరిన బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, కొమ్మినేని రవీందర్, వీసారపు శ్రీపాల్ రెడ్డి, గుండగాని సుందర్, గుండగాని బాబు, సంపెట రాము, చిల్లంచర్ల షేక్ హబీబోద్దీన్, యాకుబ్ పాషా, సయ్యద్, సర్వర్, సబ్దార్, చింతగడ్డ మాజీ సర్పంచ్ తనయుడు రాజు, దండు రాములుతో పాటుగా నియోజకవర్గంలోని 500మందికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి, జిల్లా నాయకుడు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, మూడు మండలాల ఇంఛార్జి కాలం రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, జిల్లా నాయకులు బోర గంగయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు అజ్మీర శ్రీను, మెరుగు సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మెంచు అశోక్, అలవాల ఉపేందర్, వెంకన్న, వీరభద్రం, దస్రు తదితరులు పాల్గొన్నారు.

నేడు మానుకోటలో కాంగ్రెస్ జన జాతర సభ

కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి బహిరంగ సభ
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక
అట్టహాసంగా బలరాంనాయక్ నామినేషన్
భారీగా సభ ఏర్పాట్లు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ బాగా వేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ చేపట్టిన జన జాతర సభ నేడు మహబూబాబాద్‌లో నిర్వహించనున్నారు. సీఎం ఎనమల రేవంత్‌రెడ్డి జన జాతర సభకు సాయంత్రం మహబూబాబాద్‌కు రానున్నారు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ నామినేషన్ ప్రక్రియలో సీఎం పాల్గొంటారని చెబుతున్నప్పటికీ నామినేషన్ ప్రక్రియకు సీఎం అందే పరిస్థితి లేదు. ఉదయం 11గంటలకు మహబూబాబాద్ కలెక్టరేట్లో బలరాంనాయక్ నామినేషన్ వేయనున్నారు. ఇదే క్రమంలో మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో జన జాతర సభకు సీఎం నాలుగు గంటలకు హాజరుకానున్నారు. ఈ మేరకు తొలుత కలెక్టరేట్ వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేసినప్పటికీ సీఎం కలెక్టరేట్ నుంచి ఎన్టీఆర్ ప్రాంగణానికి వెళ్లడంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని దష్టితో హెలీ ప్యాడ్ డిగ్రీ కళాశాలకు మార్చారు. సీఎం సాయంత్రం నాలుగు ఐదు గంటల మధ్యలో హెలికాప్టర్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని హెలిపాడ్‌లో దిగనున్నారు.

పక్కనే ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలోకి వచ్చి ప్రసంగిస్తారు. ప్రజలకు ఎండా నుండి ఇబ్బందులు కలగకుండా భారీ ఎత్తున టెంట్లు వేస్తున్నారు. ప్రజలకు మంచినీటి ప్యాకలతో పాటు మజ్జిగ ప్యాకెట్లు కూడా ఇవ్వడానికి ఏర్పాటు చేశారు. ఈ మేరకు సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేంనరేందర్‌రెడ్డి ఇప్పటికే పరిశీలించారు. గురువారం మరోసారి తుమ్మల నాగేశ్వరరావు సభ ఏర్పాట్లు పరీక్షించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేతన్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి ఎమ్మెల్యేలు భూక్య మురళినాయక్ డాక్టర్ తేజావత్తు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో మానుకోట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య కాంగ్రెస్ సభ ఏర్పాట్లను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారిగా జనం మధ్యలోకి రానున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇది తొలి బహిరంగ సభ కానుంది. పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్ నాలుగు నెలల పరిపాలకు రెఫరెండింగ్ కానున్నాయని, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా అధికార యంత్రాంగం సభ ఏర్పాటుకు దూరంగా ఉన్నారు. పోలీస్ యంత్రాంగం దగ్గరుండి సభ ఏర్పాటును శాంతి భద్రతల పర్యవేక్షణ చేస్తున్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి సభకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





ఫాసిస్టు బీజేపీని ఓడించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేంద్రంలోని ఫాసిస్టు బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో సీపీఐ(ఎం) నెల్లికుదురు, కేసముద్రం మండలాల జనరల్ బాడీ సమావేశం మారుతినేని పాపారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వం ఏర్పడి పదేండ్లు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అదే పాత నినాదాలకు కొత్త రంగులను అద్ది భూతద్దంలో పెట్టి హామీల వర్షం కురిపిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి రాజన్న కేసముద్రం, నెల్లికుదురు మండలాల సిపిఎం పార్టీ మండల కార్యదర్శులు మొడెం వెంకటేశ్వర్లు, పేరుమాండ్ల తిలక్ బాబు వివిధ మండలాల, మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి ,చాగంటి కిషన్, వేల్పుగొండ సావిత్ర, కావటి నరసయ్య, గొడిశాల వెంకన్న,ఇసం పెళ్లి సైదులు , పేరు మండ్ల బాబు గౌడు, నరసయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లె ,జయరాజు, కదిరి రాజు, ముద్ర కోలా శ్రీను, లక్ష్మి ,నరసమ్మ, రాజు ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



మానుకోట పార్లమెంటుకు నామినేషన్ బోని

స్వతంత్ర అభ్యర్థిగా లింగ్యానాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఎస్టీ పార్లమెంటు స్థానానికి నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం అయింది. స్వతంత్ర అభ్యర్థిగా భానోత్ లింగ్యానాయక్ అనే వ్యక్తి నామినేషన్ వేశారు. 16-మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి జిల్లా కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌కు నామినేషన్ పత్రాలు జారీ చేశారు. లింగ్యా నాయక్ మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామం గుర్రపు తండాకు చెందిన వారు ఒక సెట్టు నామినేషన్ పత్రాలు అందజేశారు.ఈ నామినేషన్ ప్రక్రియలో సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ ఆర్.డి.ఓలు అలివేలు, నరసింహారావు తహసీల్దార్లు భగవాన్ రెడ్డి,దామోదర్, శ్వేత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ నెల్లికుదురు

జన వికాస ఆధ్వర్యంలో ఎర్రబెల్లిగూడెం గ్రామంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జనవికాస మండల కోఆర్డినేటర్ ఎం సరిత తెలిపారు. మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో పెరుమాండ్ల కుమారస్వామి జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎర్రబెల్లిగూడెం గ్రామంలో పెరుమాండ్ల కుమారస్వామి జ్ఞాపకార్థంగా ఆయన భార్య పెరుమాండ్ల మంజుల, కుమారులు శ్రీపాల్‌గౌడ్,కర్ణాకర్ సహకారంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని దానాల్లోకెల్లా జలదానం గొప్పదని అన్నారు. కార్యక్రమంలో పెరుమాండ్ల మంజుల శ్రీపాల్ గౌడ్ కర్ణాకర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్ కారోబార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలి

రావుల వెంకట రంగారెడ్డి
క్రికెట్ క్రీడాకారులకు జెర్సీ లు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవంగర

యువత క్రీడ నైపుణ్యం పెంపొందించుకోవాలని రావుల వెంకట రంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు అయన తండ్రి సుధాకర్ రెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ జెర్సీ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన గడ్డ గర్వపడేలా క్రీడాకారులు ఎదగాలన్నారు. క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మొగలగాని సోమల్లు, గ్రామ యూత్ అధ్యక్షుడు మొగలగాని రజనీకాంత్, కందుల యాకయ్య, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ్ చరణ్ తేజ్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న వ్యక్తులకు పోలీసుల కౌన్సిలింగ్

నవతెలంగాణ-మహాదేవపూర్



గంజాయి పై కాటారం పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి సేవిస్తున్నారన్న సమాచారం మేరకు కొంతమంది వ్యక్తులను పోలిస్ స్టేషన్‌కు తీసుకువచ్చి డీఎస్పీ చాంబర్‌లో డీఎస్పి రామ్మోహన్ రెడ్డి గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. గం జాయి సేవించినా, కొనుగోలు చేసినా, రవా ణా చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మని డీఎస్పీ హెచ్చరించారు. గంజాయికి సంబంధించిన సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు. వివరాలు అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డయల్ 100కు కాల్ చేసి వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జునరావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ పాల్గొన్నారు.

పనులను ఎంపీడీఓ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం అమ్మ అదర్శ పాఠశాల పనులను, ఉపాధి హామీ పని ప్రదేశంను ,నర్సరీలను ఎంపీడీఓ ఏ వెంకటేశ్వర్లు, ఉపాధిహామీ ఏపీవో రమేష్ పరిశీలించి తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలో నీటి సదుపాయంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ రవీందర్, పాఠశాల హెచ్ఎం శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి బల్ల సజన, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

నవతెలంగాణ - ములుగు





లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో 16-మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధి అభ్యర్థుల, 109-ములుగు అసెంబ్లీ నియోజకవర్గ సెగ్మెంట్ ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ గురువారం జిల్లాకు చేరుకున్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, తన చాంబర్‌లో ఎస్‌పి శభరిష్, ఐటీడీఏ పీఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి శ్రీజతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలసి మేడారం సమ్మక్క సారలమ్మ ప్రతిమ మెమోంటో, పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్, ఎస్‌పి ఎన్నికల పరిశీకులకులకు వివరించారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో ఎన్నికలలో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన, కమిటీలు, బందాలు ఇప్పటి వరకూ స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం తదితర వివరాలను ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బందాలతో వ్యయ పరిశీలకులు సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డిప్యూటీ డిఈఓ సిహెచ్ మహేందర్ జి, ఆర్‌డీఓ ఈఆర్ఓ సత్యాపాల్ రెడ్డి, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి సర్దార్ సింగ్, ఎక్సైజ్ అధికారులు లింగాచారి, సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరిట రైతులను మోసగించిన గత ప్రభుత్వం : మంత్రి దుద్దిళ్ల



నవతెలంగాణ-మల్హర్‌రావు

గత ప్రభుత్వం తరుగు పేరిట రైతులను మోసం చేసిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరోపించారు. బుధవారం పలు ఆలయాలను ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామ గ్రామాన ప్రజలందరూ కలిసి సీతారాముల కళ్యాణం జరపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు సంబంధించి రాబోయే కాలంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, వచ్చే ఖరీఫ్‌కు సంబంధించిన రైతులకు ఎక్కడా ఇబ్బంది రాకుండా చూస్తామని అన్నారు. రెండు మూడు రోజులలో కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

100శాతం మొక్కలు సంరక్షించాలి

డీఆర్‌డీఓ పీడీ నరేష్



నవతెలంగాణ-గణపురం

నర్సరీలో నూరు శాతం మొక్కలు బతికే విధంగా చూడాలని డీఆర్డీఓ పీడీ నరేష్ అన్నారు. గురువారం మండలంలోని కర్కపల్లి, గాం ధీనగర్, మైలారం గ్రామంలోని నర్సరీలను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున నర్సరీలో ఉదయం 6గంటలకు సాయంత్రం 7గంటల తర్వాత నీళ్లు ప ట్టాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలు ఎక్కువ మంది వచ్చేలా చూడాలన్నారు. ఏప్రిల్ నుండి కూలి రేటు రూ.300 పెరిగినందున ప్రతి ఒక్కరు కొలతల ప్రకారం పనులు చేసి రూ.250 తగ్గకుండా పను లు చేయాలన్నారు. ఈసీ రాజు, పంచాయతీ కార్య దర్శులు శ్రావణి రాకేష్, నవీన్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్‌కుమార్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య రామకృష్ణ, శారద, పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం సమీకత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణ ప్రక్రియపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడిం దని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందిని, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తనా ఉల్లంఘన జరిగితే నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగితే సీ-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయొచ్చని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయడానికి అవకాశం ఉందన్నారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు జారీ చేస్తామని అన్నారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని అన్నారు. సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం నిర్వహించడానికి అనుమతి లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణకు నియమించిన టీములు నిరంతర పర్యవేక్షణ చేస్తాయని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఉండాలని, వాహనాల తనిఖీ చేయాలన్నారు. రూ. 50వేల కంటే నగదు తీసుకెళ్తే తగిన ఆధారాలు చూపాలని, లేదంటే నగదు సీజ్ చేస్తామని అన్నారు. గ్రామ స్థాయిలో సి విజిల్ యాప్ పై అవగాహన కల్పిస్తామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారి పట్ల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. 3500 అప్లికేషన్స్ ఫామ్స్ 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఎవరైనా ఉద్యోగులు తమ స్వంత జిల్లాకి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే వారికి ఒక రోజు ప్రత్యేక సెలవు మంజూరు చేస్తామన్నారు. 13వ తేదీన పోలింగ్ ఉన్నందున మే 3వ తేదీ నుండి వారం రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. ఫామ్ 12 డి ద్వారా 85 సంవత్సరాల దాటిన వయోవద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు ఓటు ఫర్ హెూం ద్వారా అవకాశం కల్పిస్తామన్నారు. జిల్లాలోని 317 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ ద్వారా అనుమతి పొంది ఒకే చోట ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో 14 పోలింగ్ కేంద్రాలను మరోచోటికి తరలించినట్టు చెప్పారు. 3 పోలింగ్ స్టేషన్లకు పేర్లు మార్చామన్నారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో రెండవ విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే మూడు ఎఫ్ఎస్‌టీ టీంలను ఏర్పాటుచేసి మద్యం, నగదు, ఇతరత్రా వస్తువులు, రాజకీయ పార్టీల సమావేశాలు పై నిఘా పెట్టామన్నారు. సీజ్ చేసిన డబ్బును ఇతరత్రా వస్తువులను గ్రీవెన్స్ కమిటీ టీము ద్వారా ఆధారాలను పరిశీలించి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తామన్నారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సమస్యలను తెలుసుకోవడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న 2 వేల మందికి ఎన్నికల గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు. ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని విధాల కషి చేస్తున్నామని అన్నారు.

దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



వరుసగా విద్యార్థులపై దాడులు చేస్తూ క్యాంపస్ ను విధ్వంసం సష్టిస్తున్న ఏబీవీపీ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై ఏబీవీపీ గుండాలు సుమారు 100 మంది మతోన్మాద మూకలు కలిసి విద్యార్థులపై దాడి చేశారన్నారు. కావాలనే దివ్యాంగ విద్యార్థిపై దాడి చేసినట్టు నిరూపించడంతో విద్యార్థులలో ఏబీవీపీ స్థానం కోల్పోయిందన్నారు. ఈక్రమంలో తిరిగి దాడికి ప్లాన్ చేసి అర్ధరాత్రి హాస్టల్స్‌లోకి దూరి దాడికి పాల్పడిందన్నారు. దాడి చేయకుండా అడ్డుకున్న యూనియన్ అధ్యక్షుడు అతీక్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కపాజార్జీతోపాటు మరో 20 మంది విద్యార్థులపై భౌతిక దాడికి పాల్పడ్డారని అన్నారు. అమ్మాయిలను సైతం జుట్టు పట్టుకుని ఈడ్చి దాడిచేసి గాయపర్చారని అన్నారు. విద్యార్థులను హెల్త్ సెంటర్‌కు తరలిస్తుంటే అంబులెన్స్‌ను అడ్డుకుని అంబులెన్స్ సిబ్బందిపై దాడికి యత్నించారని అన్నారు. ఈ దాడిని విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరు రాజు, జిల్లా కమిటీ సభ్యులు విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ ధనసరి సూర్య



నవతెలంగాణ - ములుగు

సీఎం సభ విజయవంతం చేయాలని, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ, మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ధనసరి సూర్య పిలుపునిచ్చారు. మహబూబాద్ నియోజకవర్గ కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా ములుగు నియోజకవర్గ పరిధిలో నుంచి ముఖ్య కార్యకర్తలు, నాయకులు భారీగా కదిలి రావాలని కోరారు. గురువారం జిల్లాలో ములుగు ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ములుగు జిల్లాను ఆ నుకుని ఉన్న కొత్తగూడ, గూడూరు, మల్లం పల్లి, ములుగు మండలాల నుంచి పెద్ద మొత్తంలో కదిలిరావాలని కోరారు. ములుగు సభ ద్వారా ములుగు నియోజకవర్గం నుంచి పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం పూరిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రవి చందర్, ఓబిసి పార్లమెంట్ ఇంచార్జి వంగ రవి యాదవ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, పట్టన అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి, మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ములుగు మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు : ఎస్పీ



నవతెలంగాణ - ములుగు(కన్నాయిగూడెం)

మావోయిస్టులకు సహకరించవదని జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ పిలుపునిచ్చారు. కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గుత్తికోయ గుంపును గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఇందుకోసం ములుగు జిల్లా పోలిస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. గుత్తికోయ గ్రామ పెద్దలు, యువకులతో సమావేశమై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు, సంఘవిద్రోహులకు ఎవరు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. స్వార్థప్రయోజనాల కోసం ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అమాయక ప్రజలను రెచ్చకొడుతూ ప్రాణాలను బలిగొంటున్నారని తీరు మార్చుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పి, ఏఎస్పి గుత్తికొయా పిల్లలకు బిస్కెట్స్ అందజేశారు. గుత్తికొయ గుడాలలో సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ములుగు డీఎస్పి రవీందర్, ఏటూరునాగారం సీఐ రాజు, కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

స్థానికంగా లేని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మంగపేట

స్థానికంగా ఉండి విద్యార్థులకు సేవలు అందించని వసతి గహాల వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాగటి రవితేజ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రవితేజ హాజరై మాట్లాడుతూ... కొంతమంది వార్డెన్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని అన్నారు. వసతి గహాల్లో ఉండి చదువుకునేదే పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులని అలాంటి విద్యార్థులకు వార్డెన్లు మెనూ ప్రకారం భోజనము పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో వార్డెన్లు విఫలమవుతున్నారని మండిపడ్డారు. కనీస శుభ్రత పాటించడం లేదని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని మరుగు దొడ్లకు డోర్ లేని పరిస్థితులు ఉన్నాయని వాపోయారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్లపై విచారణ జరిపి విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశాడు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు, సింహాద్రి, భైరేష్ పాల్గొన్నారు.

కోరం లేక మండల సభ వాయిదా..



నవతెలంగాణ -తాడ్వాయి

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రతి మూడు నెలలకోసారి జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం గురువారం కోరం లేక వాయిదా పడింది. సభ నిర్వహణకు అవసరమైన ఎంపీటీసీలు లేకపోవడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో సుమన వాణి తెలిపారు. ప్రజా సమస్యల పై చర్చించాల్సిన ప్రజాప్రతినిధులు సభకు రాకుండా స్వంత పనులు చూసుకోవటం విడ్డూరంగా ఉంది. సభ్యుల సంగతి పక్కన పెడితే సభకు హాజరయ్యే అధికారులు కూడా అంతంత మాత్రంగానే హాజరయ్యారు. సర్పంచులు లేనందున అభివద్ధిలో భాగంగా గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. ఈ ప్రత్యేక అధికారులు కూడా గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యల పై చర్చించాల్సిన మండల సర్వసభ్య సమావేశం పట్ల బాధ్యత గల ప్రజాప్రతినిధులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఎంపీడీఓ అన్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మండల సర్వసభ్య సమావేశం సరైన సమయంలో జరిగేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ఎస్సై

నవతెలంగాణ-టేకుమట్ల

వాహనదారులందరూ రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై ప్రసాద్ అన్నారు. స్థానిక పోలిస్‌స్టేషన్‌లో గురువారం మండలంలోని ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లతో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాక్టర్లకు పోలిస్ శాఖ ఆధ్వర్యంలో రేడియం స్టిక్కర్లు వేశారు. అనంతరం ఎస్ఐ మాట్లా డుతూ రాత్రిపూట ప్రమాదాలు జరగకుండా ఉండడానికి వాహనాలకు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు వేసుకోవాలన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి, వాహనదారులను జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి, హెడ్ కా నిస్టేబుల్ మల్లయ్య, పోలిస్ సిబ్బంది, ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.



ఉపాధి పనులకు వికలాంగుల అనాసక్తి...!

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం పనులపై వికలాంగులు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఇందుకు గతేడాది మండలంలో నమోదైన గుణనంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. వికలాంగులకు ఇచ్చే ప్రత్యేక భత్యాన్ని రద్దు చేయడం, ఉపాధిహామీ పనుల నిబంధనలను కఠినతరం చేయడంతోపాటు వారికి చూపించే పనులు కూడా మార్చడంతో ఉపాధి పనులకు వచ్చేందుకు వారు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో దివ్యాంగులకు వంద రోజుల ఉపాధి కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

మండల వ్యాప్తంగా మొత్తం 15 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో మొత్తం దివ్యాంగులు 256మంది ఉన్నారు. ఇందులో జాబ్ కార్డులు కలిగి ఉన్నవారు 132మంది ఉన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 132 మంది

సగంమంది కూడా పనులకు వెళ్లని వైనం
కఠిన నిబంధనలే కారణమా...?
ప్రత్యేక భత్యం రద్దు...



మాత్రమే హాజరయ్యారు. ఈ లెక్కన సగంమంది కూడా పనులకు హాజరు కాలేదు. పనులకు వచ్చినవారు గతేడాది మొత్తం 771 పని దినాలు పూర్తి చేశారు. అయితే ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ఉన్న వెబ్సైట్ ను కేంద్రం తన పరిధిలోకి తీసుకోవడంతో దివ్యాంగులకు ఉన్న ప్రయోజనాలన్ని రద్దయ్యాయి. వీరు కూడా సకలాంగులతో సమానంగానే ఉపాధిహామీ ఫిల్డ్ అసిస్టెంట్లు చూపించే పనులను కొలతల ప్రకారంగానే చేయాల్సి వస్తోంది. పనులు కఠినతరంగా ఉండడంతో వారికి కల్పించిన రాయితీలు లేకపోవడంతో పనులకు వచ్చేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఉపాధిహామీలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని భావించిన కేంద్ర ప్రభుత్వం పనుల కల్పన, వేతనాల చెల్లింపునకు రాష్ట్ర స్థాయి నుంచి కేంద్రానికి పరిమితం చేసింది ఇందుకోసం గతేడాది పలు సంస్కరణలు చేపట్టింది. పనుల కల్పనకు సంబంధించిన వెబ్సైట్ మారడంతో దివ్యాంగులకు కల్పించే పనుల నిబంధనలను కఠినతరం చేసింది. గతంలో దివ్యాంగులు 70శాతం పని చేస్తే వారికి వందశాతం కూలి చెల్లించేవారు. సకలాంగులకు ఏడాదిలో వంద రోజుల పని కల్పిస్తే,దివ్యాంగులకు 150 రోజులు పని కల్పించేవారు. పైగా వారికి 5కిలో మీటర్ల లోపు మాత్రమే పనులను చూపేవారు. ఒకవేళ అంతకంటే ఎక్కువ దూరం పనికి వెళ్లాల్సి వస్తే 20 శాతం అలవెన్స్‌లను అదనంగా చెల్లించేవారు. పైగా వారికి నర్సరీలో మొక్కల పెంపకానికి సంబంధించిన బ్యాగులను నింపడం, ముళ్ల చెట్లను తొలగించడం, చెళ్లలోని రాళ్లను తీసివేయడం వంటి సులభతరమైన పనులను చేయించేవారు. దివ్యాంగులకు సంబంధించి పనుల ప్రగతిపై ప్రత్యేక నివేదికలను కోరేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది దివ్యాంగులు ఉపాధి పనులు చేసేందుకు ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
మహబూబాబాద్
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

బీఫామ్ అందుకున్న మాలోత్ కవిత

స్వయంగా చేతికిచ్చిన కేసీఆర్
23న మానుకోటలో నామినేషన్
హైదరాబాదులో పార్లమెంట్ స్థాయి సమావేశం
ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు హాజరు

నవతెలంగాణ-మహబూబాబాద్

బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఫామ్ అందజేశారు గురువారం హైదరాబాదులో కేసీఆర్ చేతుల మీదుగా కవిత బీఫామ్ అందుకుని నియోజకవం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ నెల 23వ తేదీన మహబూబాబాద్‌లో కవిత నామినేషన్ వేయడానికి



నిర్ణయించినారు హైదరాబాదులో కవిత నామినేషన్‌పై పార్ల మెంట్ స్థాయి నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ మాలోత్ కవిత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, తాత మధు మాజీ ఎమ్మెల్యేలు డిఎస్ రెడ్యానాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, హరిప్రియ నాయక్, శంకర్‌నాయక్, మానుకోట జెడ్పీ చైర్పర్సన్ బిందు, ముఖ్య నాయకులు కెఎస్ఎన్ రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లావ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కు, ఓటు వేయడం ఒక సామాజిక బాధ్యత, వంద శాతం ఓటింగ్ తదితర ఓటరు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గురువారం సీరోలు మండలంలోని పలు గ్రామాల్లో మరిపెడ, మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటర్లందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ పలు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వీరబాబు, తాసిల్దార్ శారద, పంచాయతీ సెక్రెటరీ, ఈజీఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, జిల్లా పౌర సంబంధాల శాఖ సాంస్కృతిక సారథులు రవీందర్ గౌడ్, బండ వెంకన్న తో పాటు, వారి బందం, స్థానిక మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వార్డు కౌన్సిలర్

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నవతెలంగాణ -మరిపెడ

కాంగ్రెస్ అంటేనే నమ్మకమని, ప్రజలకు చెప్పింది తూచా తప్పకుండా చేసే ప్రభుత్వం కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. ప్రజాదరణ కలిగిన నేతలకు పార్టీలోకి తప్పక ఆహ్వానిస్తామని, అందులో భాగంగానే చేరికలుంటాయని అన్నారు. మరిపెడ మునిసిపాలిటీలోని 9వ వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరగా వారిని కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలంటే అన్ని శాఖలు సమంగా పని చేయాలని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో ప్రజలు మెచ్చే నాయకుల పాత్ర కీలక మన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం, అవినీతి వల్ల నేడు రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, అయినా సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్లు నడుస్తున్న కాలంలో పనులకు ఆటంకం కలుగు తుందని, రానున్న ఏడాది కాలంలో ఆరుగ్యారంటీలను పూర్తి చేస్తామన్నారు. అనంతరం వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ వార్డు ప్రజల అభీష్టం మేరకు పార్టీ మారుతున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎమ్మెల్యేతో పాటుగా కషి చేస్తామన్నారు. అనంతరం తొమ్మిదో వార్డుకు చెందిన సుమారు 100మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మండల నాయకులు కాలం రవీందర్ రెడ్డి, షేక్ అఫ్జల్, మెంచు అశోక్, అలువాల ఉపేందర్, వెంకన్న, కారంపూడి ఉపేందర్, మైనార్టీ నాయకులు అజీజ్, షబ్బీర్, యాకుబ్ జానీ, కొమ్ము భరత్, కొండ కష్ణ, బల్ల సతీష్, షేక్ వహీద్ తదితరులున్నారు.

ఉపాధి కూలీల సమస్యల్ని పరిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం అఖిల భారత రైతు కూలీ సంఘం మండలంలోని బాలాజీపేట, వెంకట్రాంపురం పని ప్రదేశాల్లో పరిశీలనకు వెళ్లిన సందర్భంగా ఉపాధి కూలీలు తమ గోడును వెల్లబుచ్చారని ఆయన పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు కనీస వేతన చట్టం ప్రకారం కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 750 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, రద్దు చేసిన అలవెన్సును పునరుద్ధరించాలని, వారానికి ఒకసారి మస్టర్ల స్లిప్పులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మండే ఎండలో ఉపాధి పనులు

మౌలిక వసతులు శూన్యం
మహిళలపై ఫీల్డ్ అసిస్టెంట్ బెదిరింపులు
నేను చెప్పిందే అధికారులు వింటారని కూలీలపై ఆగ్రహం

నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రస్తుతం వేసవి కాలం 40 డిగ్రీల నుంచి 45 డిగ్రీల వరకు ఉన్న తరుణంలో ప్రజలు అత్యవసర సమయంలోనే బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ ప్రభుత్వాలు ఆదేశాలు చేస్తుంటే మరో ప్రక్క అదే ఉష్ణోగ్రత లో ఉపాధి పనులను ఎర్రటి ఎండలోనే కొనసాగిస్తున్నారు. పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు కనీస వసతులు త్రాగునీటితో పాటు అనుకోకుండా కూలికి ఏదైనా అయితే ప్రథమ చికిత్సను అందించేందుకు హెల్త్ కిట్టు, ఎండ నుండి సేద తీరేందుకు టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ ఎక్కడ ఈ వసతులు కల్పించిన దాకాలు కనిపించడం లేదు. దీంతో కూలీలు చేసేది ఏమి లేక ఎర్రటి ఎండలోని పనులు చేస్తూ వడదెబ్బకు గురవుతున్నారు. దంతాలపల్లి మండలంలోని కుమార్‌కుంట్ల గ్రామంలో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం పనిలేని వారికి ఉపాధి కల్పించి వారికి పని ప్రదేశాలలో కావలసిన సౌకర్యాలను అందజేయాల్సిన కర్తవ్యం, కానీ సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలయిందని చెప్పవచ్చు. ఈ పథకంలో భాగంగా ప్రతినిత్యం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11గంటల వరకు కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. కానీ పని ప్రదేశంలో కూలీలు తాగునీటి ఇంటి నుండి బాటిల్లతో తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఏప్రిల్ ఒకటి నుండి ఆయా గ్రామాల గ్రామ



పంచాయతీలో నీటి వసతి కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్న, కూలికి ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రథమ చికిత్స అందించేందుకు హెల్త్ కిట్లు, టెంట్లు ప్రభుత్వం నుండి అందలేకపోతున్నట్లు సమాచారం. 2011నుండి ఇప్పటి వరకు పని ప్రదేశంలో ప్రభుత్వం టెంట్ల ఏర్పాటుకు నిధులను మాత్రం అందజే యకపోతుంది.

చెట్టు నీడలే శరణ్యం

పని ప్రదేశంలో టెంటు ఏర్పాటు చేయక పోవడంతో ఉపాధి కూలీలు ఎండ నుండి సేద తీరేందుకు చుట్టుపక్కల గల చిన్నచిన్న చెట్లే శరణ్యం అంటున్నారు. ఉపాధి పనులు చెరువులలో నడపడం వలన కొన్ని ప్రదేశాలు ఆ చెట్లు కూడా ఉండడం లేకపోవడంతో ఎండ దెబ్బకు గురై అనారోగ్యాల పాలవుతున్నారు. వడదెబ్బ తాకిడికి ఉపాధి కూలీలు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం చోటుచేసుకుంది.

అస్వస్థతకు గురైన ఉపాధి హామీ కూలీ

మండలంలోని కుమ్మరకుంట్ల గ్రామంలో



జాతీయ ఉపాధి హామీ పథకం కింద పెద్ద చెరువులో పూడికతీత పనులు చేస్తున్న క్రమంలో పని ప్రదేశంలో టెంట్లు ప్రథమ చికిత్స కిట్లు లేకపోవడంతో అస్వస్థకు గురై గంధసిరి సత్తయ్య అస్వస్థకు గురైన ఘటన చోటు చేసుకుంది తప్పినట్లు ఉపాధి హామీ కూలీలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి టెంట్లు ప్రథమ చికిత్స కిట్లు అందించాలని కోరుతున్నారు.

సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కై బయ్యారం, గార్ల మండలాల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం గురువారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ పాల్గొని ప్రసంగించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలి పించాలని ఆకాంక్షించారు. మండలంలో ప్రధాన సమస్యలైనా బయ్యారం పెద్ద చెరువు, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కషి చేస్తుందని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధిష్టానం తీసుకుంటే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు



చేసి తీరుతామని వారు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించడానికి నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భుక్య ప్రవీణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి మోహన్ జి, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నవతెలంగాణ- దంతాలపల్లి

మండలానికి సంబంధించిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నరసింహులపేట, దంతాపల్లి ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాముగౌడ్, దాట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో సుమారుగా 1000 మందితో చేరారు. గురువారం మరిపెడలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో వ్యవసాయ శాఖ మంత్రి, మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లా డుతూ పార్టీలో చేరిన కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడు కుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 7
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో మండలంలో గురువారం పసర ఎస్ఐ ఏ కమలాకర్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. పస్రా ఎస్సై కమలాకర్ తన సి బ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. పస్రా గ్రామ శివారులో జాతీయ రహదారిపై ప్రతి వాహనంను ఆపి సోదాలు నిర్వహి స్తూ వాహన దారుల వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం సరఫరాను అడ్డుకోవడానికి పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని ఎస్సై కమలాకర్ వివరించారు.

ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన పలువురు కుటుంబాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం పరామర్శించారు. గణపసముద్రం డైరెక్టర్ పెండ్యాల శంకర్ కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయన నివాసానికి చేరుకొని పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్కెర సాయిలు అనా రోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. మండల కేంద్రానికి చెందిన నాయకపు స్వామి అనా రోగ్యంతో మృతిచెందగా బాధఙత కుటుంబాన్ని పరామర్శిం చారు. మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామపంచాయతీకి చెందిన బొల్ల రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా విరి కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపెల్లి గ్రామానికి చెందిన జిలెల మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం బాధిత కుటుంబాన్ని అఖిల భారత యాదవ సంఘం నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్, గద్దం చంద్రయ్య యాదవ్ బోయిని రాజయ్య యాదవ్, యాదండ్ల రామన్న యాదవ్ కొడారి చిన్నమల్లయ్య యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, పోచంపల్లి రవి యాదవ్ పోచంపల్లి మల్లేష్ యాదవ్ పరామర్శించారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయం

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్

నవతెలంగాణ-మహాదేవపూర్

బడుగు బలహీన వర్గాల అభివద్ధి బిజెపి పెద్దపేట వేస్తుందని పెద్ద పెల్లిబిజెపి పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు గురువారం మంథని నియోజకవర్గం లో భాగంగా మహాదేవపూర్ మండలంలో ఎన్నికల ప్రచారం పార్టీ ఆఫీస్ లో ప్రారంభించారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మంథని లాంటి వెనుక బడిన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు గడ్డం వివేక్, గడ్డం వినోద్ఓట్లు వేసుకుని రాజకీయ లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపిం చారు. పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో మాయమాటలు చెప్పి గెలుస్తుందని అన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేయాలని బూత్ కమిటీ వేస్తున్నామని బీజేపీ సన్నాక సమావేశం హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఆకుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల శక్తి కేంద్రం ఇన్‌చార్జిగా రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జీగా మల్లెవేణి రమేష్‌ను నియమిస్తూ బిజెపి మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తాడిచెర్ల శక్తి కేంద్రం ఇంచార్జీగా పదవి బాధ్యతలు కట్టబెట్టడం పట్ల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి, అసెంబ్లీ కన్వీనర్ మల్యా మోహన్ రావు కు, మండల పార్టీ అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలి పారు.

ఇంటింటి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మహబూబాబాద్ పార్లమెంటు సీటు గెలుపే లక్ష్యంగా మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రా రంభించారు. పార్టీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్‌ను ఆ దరించాలని కోరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి, శక్తి కేం ద్రం ఇన్‌చార్జి వలపుదాసు రవిశంకర్, బూత్ కమిటీ అధ్యక్షు లు కడియాల నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం సీతారాంపురం గ్రామంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూపాలపల్లి ,ములుగు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా దాగి ఉండే ప్రతిభ గుర్తించి ప్రోత్సహిస్తే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. క్రీడ పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి ముదిరాజ్, మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్‌ముదిరాజ్, కొలి పాక నర్సింగరావు, మండల సీనియర్ నాయకులు మార్నేని ఉపేందర్ రావు, మారపెల్లి బుజ్జన్న, గూడ దేవేందర్ రెడ్డి, మామిడి పులేందర్ , సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పీట్ల రంజిత్, పాశం సర్వేశం, మాజీ ఎంపిటిసి మామిడి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

గని సమస్యలు పట్టించుకోని అధికారులు

టీఎస్‌యూఎస్ నాయకులు జనార్ధన్, ప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ -కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏరియాలోని కేటీకే-5 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికా రులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలంగాణ సిం గరేణి ఉద్యోగుల సంఘం(టీఎస్‌యూఎస్) రాష్ట్ర ఉపాధ్య క్షులు కాసర్ల ప్రసాద్‌రెడ్డి, భూపాలపల్లి ఏరియా ఉపాధ్య క్షులు దాసరి జనార్ధన్ ఆరోపించారు. గురువారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాల యం బాతల రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో వారు మాట్లాడారు. గత నెల రోజులుగా మ్యాన్ రైడింగ్ సరిగా పనిచేయటం లేదని, మొదటి షిఫ్టులో దాదాపుగా 300మంది కార్మికులు భూగర్భ గనిలోకి వెళ్లి



పనిచేయాల్సి ఉంటుందని వారి కనుగుణంగా మ్యాన్ రైడింగ్ కుర్చీలు దాదాపు 150 ఉండాలన్నారు. కానీ, 20 కుర్చీల తోటి మ్యాన్ రైడింగ్ నడుస్తున్నదన్నారు. దీంతో అండర్ గ్రౌండ్ లో విధులు నిర్వహించే కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విషయం గనిస్థాయి అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని అన్నారు. క్యాంటీన్‌ను సక్రమంగా నడపడం లేదని, తాగు నీరు, మజ్జిగ, తెల్ల టవళ్ల సరఫరా, ఫ్రిడ్జ్ ఏర్పాటు తదిత రవి కల్పించడం లేదన్నారు. ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో గెలిచిన ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాలు కార్మిక సమస్యల పై పోరాడకుండా యాజమాన్యానికి తొత్తు లాగా మారా యన్నారు. కార్మికులు సమస్యలపై నిలదీస్తే చార్జ్ షీట్, సస్పెండ్ లెటర్స్ ఇస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నామాల శ్రీనివాస్, కలకోటి లింగయ్య, రాళ్ల బండి బాబు, వేరెంటి శ్రీధర్, జయశంకర్, శివ, సిహెచ్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి అని పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు ఒక ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను నయవంచనకు గురి చేశాడ ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి ఆరోపిం చారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షు లు దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో చంద్రమౌళి మాట్లాడారు. రాష్ట్రంలోని మాదిగలను రాజకీ యపరంగా ప్రభుత్వంలో మాదిగల ప్రాధాన్యతను తగ్గిస్తు న్నారని తెలిపారు. రాష్ట్రం లో వెలమరాజ్యం పోయి రెడ్ల రాజ్యం వచ్చిందని విమ ర్శించారు. ఏ పదవిలో చూసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రెడ్లే అధికంగా కనబడుతున్నారని



మండిపడ్డారు. గతంలో మా దిగులు లేనిదే నేను లేను అని బహిరంగ సభల్లో ప్రక టించిన రేవంత్ రెడ్డికి నేడు మాదిగలు అంత చులకనగా కనబడుతున్నారని అన్నారు. మాదిగలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ భూగర్భంలో కలిసిపోతుందని తెలిపారు. అంబేద్కర్ జయంతి నాడు హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయకుండా అవమానపరిచాడని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రధాని మోదీ మాదిగలకు సముచిత స్థానాన్ని కల్పించి రెండు పార్లమెంటు టికెట్లను మాదిగలకు కేటాయించినట్టు చెప్పారు. బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చా రు. ఇప్పటికైనా మాదిగల పట్ల సీఎం వివక్ష వీడకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లోకి రానివ్వకుండా అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్, ఎమ్మార్పీ ఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి అంతడుపుల సురేష్, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుప తి, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు దోర్నాల భరత్, మాదిగ యువసేన జిల్లా నాయకులు సిరిపంగా చంటి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం అండగా ఉంటుంది

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన జంగిడి భాగ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో హనుమకొండ శ్రీ లాస్య హాస్పటల్‌లో చికిత్స చేయించుకుంది. కాగా బాధితురాలును గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామానికి చెందిన కాట్రేవుల రాజక్క ఇటీవల ప్రమాదంలో మృతిచెందారు. గురువారం బాధిత కుటుంబాని కి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు పంచిక మల్లేష్‌యాదవ్, యాదవ సంఘం మండల నాయకులు కాటమేన



రాజయ్యయాదవ్, నవీన్‌యాదవ్, గ్రామ సంఘం నాయకులు బట్టి శ్రీనివాస్‌యాదవ్ అనుముల రవీంద్రయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

క్లినిక్‌పై ఔషధ నియంత్రణ అధికారుల దాడులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణంలోని సూర్యాపేటరోడ్‌లో చింతకింది యాదగిరి అనే అర్హత లేని వైద్యుడు క్లినిక్ నిర్వహిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఆ క్లినిక్‌లో వరంగల్ ఔషధ నియంత్రణ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రాజలక్ష్మి పర్యవేక్షణలో ఔషధ నియంత్రణ అధికారుల దాడులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జనగామ జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఏ బాలకృష్ణ, అరవింద్‌కుమార్‌లు క్లినిక్ అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన సుమారు 45వేల రూపాయల విలువ గల 43రకాల ఔషధాలను గుర్తించినట్టు తెలిపారు. ఆ ఔషధాలను స్వాధీనం చేసుకుని అర్హతలేని వైద్యుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



అనాథ బాలికలకు పాలిటెక్నిక్‌లో ఉచిత ప్రవేశం

జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలికలకు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన పాక్షిక అనాధ బాలికలకు, పేదరికంలో ఉన్న బాలికలకు, అక్రమ రవాణాకు గురైన బాలికలకు, సంరక్షణ కేంద్రంలో ఉన్న బాలికలకు, మహిళా సంస్థలో ఉన్న బాలికలకు ఎలాంటి అర్హత పరీక్ష లేకుండా పాలిటెక్నిక్‌లో ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నట్టు జిల్లా మహిళా, పిల్లల, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జయంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 10వ తరగతి పాస్ అయిన బాలికలకు నేరుగా మూడు సంవత్సరాల డిప్లమా కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. డిప్లమో ఇన్ సివిల్ ఇంజనీరింగ్,: డిప్లమో ఇన్ ఎలక్ట్రికల్-ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లలో అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. కులం ధ్రువీకరణ (అనాధలకు అవసరం లేదు) పత్రం, ఆదాయ ధ్రువీకరణ (అనాధలకు అవసరం లేదు) పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో అర్హత కలిగిన బాలికలు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్ 6నంబర్ రూమ్‌లో సంప్రదించాలని కోరారు. ఎంపికైన బాలికలకు ఉచిత విద్యతోపాటు వసతి కూడా కల్పిస్తారని తెలిపారు.



మే 1నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మే నెల 1 నుండి 31 వ తారీకు వరకు కబడ్డీ, కోకో, అథాలెటిక్స్, వాలీబాల్, బాస్కెట్బాల్ తదితర క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి బి. వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఈ శిక్షణ శిబిరాలకు 14ఏండ్ల వయసు కలిగిన బాలబాలికలకు ప్రాముఖ్యత ఉంటుందని, ప్రతి మండలానికి ఒక వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు ఉత్సాహంతులైన వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని, ఆయా అభ్యర్థులు నిర్వహించిన క్రీడా వివరాలు, గ్రామం, ప్రదేశం తెలియజేస్తూ తమ దరఖాస్తులను కలెక్టరేట్లోని రూమ్ నంబర్ ఎస్-15లో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ :9182552593 లో సంప్రదించాలని కోరారు.





దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-రఘునాథపల్లి

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకోళ్ల రవి గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీటీసీ పేర్ల ఉషా రవి దంపతులు హనుమాన్ స్వాములకు భిక్ష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలుయాదవ్, సీనియర్ జర్నలిస్టు చింతకింది కిష్టమూర్తి, గౌడ సంఘం యువనేత కోళ్ల రాజు గౌడ్, కొల్చుల నాగరాజు, లెనిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న మతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

వెంకన్న కుటుంబానికి అండగా ఉంటాం

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోతి వెంకన్న మతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఇటీవలే వెంకన్న అకస్మాత్తుగా మతి చెందడంతో గురువారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం వెంకన్న చురుకైన కార్యకర్తగా పనిచేశాడని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు కషి చేశాడని, వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి వెంకన్న చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జలగం కుమార్, మండల నాయకులు పోగు శ్రీనివాస్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, గ్రామ మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి బుచ్చమ్మ సత్తిరెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, గ్రామ యూత్ అధ్యక్షులు రాము, పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ నిర్మల చంద్రబాబు, సొసైటీ డైరెక్టర్ ముస్కు కేశవరాం, ప్రభాకర్ మదర్, సురేష్, బాబు, యాక చారి, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



మనోవేదనతో విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

మండలంలోని హరిజన కాలనీ గ్రామానికి చెందిన ఈరెంటి వంశీ (21) మనోవేదనకు గురై బుధవారం రాత్రి పాలకుర్తిలో గల ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హరిజన కాలనీకి చెందిన ఈరెంటి వంశీ ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల్లో పరీక్షలు రాసినప్పటికీ ఫెయిల్ అవుతానని అనుమానంతో మనోవేదనకు గురై ఇంట్లో ఉన్న ఫ్యానుకు ఉరి వేసుకుని మతి చెందాడని తెలిపారు. మతుడి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి కలిసిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని చేర్యాల మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ కోసం కషి చేసిన నాయకులను గుర్తించాలని, గత పది ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్యకర్తలు అక్రమ కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారిని గుర్తించాలని కోరారు. పార్టీ కోసం నిరంతరం పని చేసిన వారిని గుర్తించి నామినేట్ పదవులు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా స్పందించిన మంత్రి కార్యకర్తల సమస్యలను పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ జెడ్పీటీసీ కొమ్ము నరసింహారావు, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండీ ఖజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుగల దుర్గయ్య, బోడిగం నర్సిరెడ్డి, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ. లక్ష స్వాధీనం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

వాహన తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు. ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1లక్షల నగదును గురువారం స్వాధీనం చేసు కున్నారు. మండల కేంద్రంలో ఎలాంటి రసీదు లేకుండా తీసుకెళుతున్న రూ. లక్ష నగదును సీజ్ చేసినట్టు సీఐ ముస్క రాజు తెలిపారు. వాహన తనిఖీల్లో భాగంగా మండలంలోని మాన్ సింగ్ తండాకు చెందిన భూక్య రవీందర్ నుంచి నగదు పట్టుబడిందన్నారు. పట్టుబడిన నగదును సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై నాగరాజు, ఏఎస్సై రాజమౌళి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండలంలోని జీడికల్ గ్రామంలో ఆలేరు మోత్కూరు ప్రధాన రహదారిపై పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసు బందం గురువారం తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నామినేషన్ ప్రారంభం కావడంతో చెక్ పోస్ట్ల వద్ద ప్రత్యేక పోలీస్ ప్రొటెక్షన్ తో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజు, హార్టికల్చర్ అధికారి ధనరాజు, సిఆర్పిఎఫ్ సిబ్బంది ఉన్నారు.



ఆస్పత్రులకు రిజిస్టర్ తప్పనిసరి

డీఎంహెచ్ఓ హరీష్‌రాజ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ, ప్రవేటు, ఆయుష్ ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా వైద్యశాఖ అధికారి హరీష్ రాజ్ సూచించారు. జిల్లాలో 5 తనిఖీ బందాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ బందాలకు డిప్యూటీ డిఎం సిహెచ్ఓ ప్రోగ్రాం స్థాయి అధికారిని నియమించి జిల్లాలో రిజిస్టర్ అయిన ప్రైవేట్ వాటిల్లో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తున్నారా, లేదా రిజిస్టర్ అయిన వాటిలో కాలపరిమితి ముగిసిపోయినవి ఏమైనా ఉన్నాయా, అని పరిశీలించి ఈ బందాలు జిల్లాస్థాయి అధికారులకు నివేదిక అందిస్తారన్నారు. ఏవైనా రిజిస్టర్ కానివి ఉన్నట్లయితే వాటిని ఎంత కాలం నుండి నడిపిస్తున్నారు, అనే విషయాలు సేకరించి వాటిపై యాక్ట్ ప్రకారం తగిన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. ఐదు బందాలకు ఒక్కొక్క బందంలో ఐదు నుండి ఆరుగురు సిబ్బంది వైద్యాధికారుల పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇట్టి బందాలు 15 రోజుల సమయంలో తనిఖీలు నిర్వహించి నివేదిక పంపాలని ఆదేశించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.